శ్రీ

విద్యార్థివ్యాకరణము

ఈ గ్రంథము నెల్లూర్ జిల్లా, బుచ్చిరెడ్డిపాళెం
మండలం దేశాంతరీ నాగమాంబాపురం
గ్రామ కాపరస్థుడు శ్రీ కాటం వీరారెడ్డిగారి
కంకితమీ యబడినది.
రచన

ప్రథానాధ్యాపక

డాక్టర్ పి. రవివర్మ, యం ఎ, ఎల్.ఎల్.డి.,

అమెరికన్ బాప్టిస్టు మిషన్ ఉన్నతపాఠశాల, ఒంగోలు.

విద్వాన్ వి. వెంకటసుబ్బయ్య

తెలుగు పండితులు

ఎ బి. యం. హైస్కూలు, ఒంగోలు.

1958

మూల్యము 1-0-0.

విన్నపము

వ్యాకరణము శాస్త్రము మహాసముద్రము నా దగు నీ వ్యాకరణము ప్రకృత విద్యార్థులు దరింప దరిగానగ యున్నాఁడని అధ్యాపకులమగు మా యనుభవాభిప్రాయము కావున విద్యార్థులకు దరిగా దరిజేర్చు నీవ్యాకరణము సూత్రార్థముల విపులము గావించుచు విద్యార్థివ్యాకరణము అనఁ బడుచున్నది విద్యార్థులకు వ్యాకరణమునం దభిరుచి గలిగించుట మా యాశేయము అట్టి మా యాశేయసిద్ధి నెల్లయును దోడ్పడుచుగాత

ప్రభుత్వ ప్రణాళిక ననుసరించి వ్యాకరణాంశము లిందుఁ బొందుపఱుప బడి యున్నవి ఉన్నత పాఠశాలా విద్యార్థులకు నీ విద్యార్థి వ్యాకరణము మిక్కిలి యుపయోగకరముగ నుండును పండితులు మా యాశేయసిద్ధిని గమనించి యిందలి లోపములను దెలిపిన జక్కఁబఱచుకొందు మని మా విన్నపము

ఇట్లు

కర్తలు

శ్రీ

విద్యార్థి వ్యాకరణము

విషయము

I

వర్ణములు

భాష-అక్షరము 2 అచ్చులు క హ్రస్వములు-దీర్ఘములు ఖ వక్రములు-వక్రతమములు 3 హల్లులు క వర్గములు-స్పర్శములు ఖ పరుషములు గ సరళములు ఘ స్థరము లు ఙ అంతస్థములు చ ఊష్మములు 4 వర్ణోత్పత్తి 5 ఉభయాక్షరములు

II

పదములు - విభాగములు

తత్సమము 2 తద్భవము 3 దేశ్యము 4 అన్యదేశ్యము 5 గ్రామ్యము 6 ప్రకృతి - వికృతి

III

వాక్యము - విభాగములు

కర్తృకర్మక్రియ సకర్మక అకర్మకములు-సామాన్య సన్నిష్టమహావాక్యములు

IV

భాషాభాగములు

నామవాచకము 2 వచనము 3 లింగము

V

భాషాభాగములు

క్రియ 2 కాలములు 3 అర్థములు 4 ధాతు భేదములను గుర్తింపుము

VI

భాషాభాగములు — సర్వనామము

సర్వనామము 2 విశేషణము 3 అవ్యయము 4 భాషాభాగములను గుర్తింపుము

VII

దృతము — దృతప్రకృతికము — కళ

VI I

కారకము

ప్రథమావిభ_ 2 ద్వితీయావిభ_ 3 తృతీయావిభ_ 4 చతుర్థీవిభక్తి 5 పంచమీవిభక్తి 6 షష్ఠీవిభక్తి 7 సప్తమీవిభ_

IX

ఔపవిభక్తికములు

X

శబ్దవల్లవము

XI

ఆమ్రేడితము

XII

కృదంతములు

XIII

తద్ధితములు

XIV

సమాసములు

తత్పురుషము 2 కర్మధారయము – వ్యధికర్ణ సమానాధికరణములు 3 బహువ్రీహి 4 ద్వంద్వము

5 ద్విగువు 6 అవ్యయీభావము 7 నఙ్‌సమాసము 8 భాషా భేదములు సమాసములు 9 సమాసములు అభ్యాసము

XV

సంధి

సంధి కార్యములు - ఆగమము 2 ఆదేశము 3 వికల్పము 4 బహుళము 5 నిత్యము 6 సంధుల నెఱుగుము 7 తెలుగు సంధులు

XVI

ఆమ్రేడిత సంధులు

XVII

దుర్గితప్రకృతిక సంధులు

XVIII

సమాససంధులు

XX

ఛందస్సు

గురులఘువులు 2 గణములు 3 అభ్యాసము 4 ఉత్పలమ్మాల 5 చంపకమాల 6 మత్తేభము 7 శార్దూలము 8 మత్తకోల 9 ఆటవెలది 0 తేటగీతి కందము 2 సీసము 3 ద్విపద అభ్యాసము

XX

అలంకారములు

శబ్దాలంకారములు

క ఛేకానుప్రాసము ఖ వృత్త్యనుప్రాసము గ లాటానుప్రాసము ఘ యమకము ఙ) ముక్తపదగ్రస్తము

2 అర్థా ంకారములు

క ఉపమ ఖ రూపకము గ ఉత్ప్రేక్ష ఘ అ
ర్థాంతరన్యాసము ఙ దృష్టాంతము చ స్వభావో్క్తి
ఛ శ్లేష జ అతిశయోక్తి ఝ విరోధాభాస ఞ వ్యా
కరము ట సారాలంకారము

XXI

సంస్కృత సంధులు

సవర్ణదీర్ఘసంధి – గుణసంధి – వృద్ధిసంధి – యణా
దేశసంధి – మఱికొన్ని సంస్కృసంధులు

XXII

దోషములు

I

వర్ణములు

భాష — అక్షరము

అక్షరమన గా ధ్వనిని కలుగ జేయు గుర్త జనులు పరస్పరాభిప్రాయములను దెలుపుకొన సాధ్యమైన వారలచే పలుకబడు ధ్వని సమూహము భాష పరోక్షమున నుండు వారలకు ఆశయములను దెలుపుటకు ఏర్పడిన ధ్వనిసంకేతములు.

ఆంధ్రభాష

ఆంధ్రదేశమందలివారు వ్యవహరించు భాష ఆంధ్రము తెను గు తెలు గు వికృతి అను నామాంతరము లాంధ్రము నకు గలవు. ఇద్భవ తత్సమదేశ్యాత్మకమైన ఆంధ్రమునకు వర్ణము లేబదియాఱు

వాఙ్మయమనర్థకము కాకుండ కొన్ని నియమములను గావించి భాషను శాసించునది వ్యాకరణము

ఆంధ్రవర్ణములు -అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అ: క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య ర ఱ ల ళ ఴ వ శ ష స హ

2 అచ్చులు

స్వతంత్రోచ్చారణశక్తి గలిగి తమంతతామే ప్రకాశించునవి గావున స్వరములనియు హల్లుల పలుకుబడి బ్రాణములవంటివి గావున ప్రాణములనియు నీయచ్చులు చెప్పబడుచున్నవి

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ - అను నీపదునాఱు అక్షరములును అచ్చుల

క హ్రస్వములు దీర్ఘములు

పలుకుబడియందలి కాలభేదమును బట్టి అచ్చులు హ్రస్వములనియును దీర్ఘములనియును ద్వివిధములు

హ్రస్వమన గా నొకమాత్ర పలుకుటకు బట్టునంత కాలము పట్టునట్టి అచ్చు దేనిచే గాలము కొలువ బడునో యది మాత్ర యన బడు అ ఇ ఉ ఋ ఌ ఎ ఒ అనునీయేడును హ్రస్వములు

దీర్ఘమన గా రెండు మాత్రలు పలుకుటకెంత కాలము పట్టునో యంతకాలములో నుచ్చరింప బడు అచ్చు

ఆ ఈ ఊ బూ శ్రా ఏ ఐ ఓ ఔ అను నీతో మ్మిది యును దీర్ఘములు.

ఖ వర్గములు — వర్గితమములు

ఎ ఏ ఒ ఓ అను ఈనాలుగు అచ్చులకు వర్గములని పేరు వాక్యములో వర్గితను గలిగియుండుటచే నివి వర్గములన బడుచున్నవి

ఐ ఔ అన బడు ఈరెండచ్చులును వక్రితమములు వ్రాతలో మి శ్రలి వర్గితను గలిగియుండుటచే నివి వర్గితమములన బడుచున్నవి

శి హల్లులు

స్వతంత్రముగ నుచ్చారణాశ్ర లేక పొల్లు రూపముల హల్లులుండును పొల్లురూపముగ నుండు హల్లులకు వ్యంజనములని పేరు ప్రాణములయిన అచ్చులు వ్యంజనములతో గూడినపుడు పలుక బడు శక్తిగలిగి ప్రాణము గలిగి ప్రాణులగుచున్నవి

క్ గ్ చ్ న్ ఇవి వ్యంజనములు క్ + అ గ్ + అ చ్ + అ న్ + అ ఈవ్యంజనములతో అ అనుప్రాణము వచ్చి చేరినది అంతట ప్రాణము కలిగి క గ చ న అను రూపముల దాల్చి పలుక బడుటకు శక్తిగలవి యగుచున్నవి

క్ అను వ్యంజనము - అ - మొదలగు ప్రాణములతో గూడిన నెటు లవతారముల నెత్తి ప్రాణులగుచున్నవో గమనింతము

వ్యంజనము	+	ప్రాణము	=	ప్రాణి	
క్	+	అ	=	క	తలకట్టు
క్	+	ఆ	=	కా	దీర్ఘము
క్	+	ఇ	=	కి	గుడి
క్	+	ఈ	=	కీ	గుడిదీర్ఘము
క్	+	ఉ	=	కు	కొమ్మ
క్	+	ఊ	=	కూ	కొమ్మదీర్ఘము
క్	+	ఋ	=	కృ	ఋత్వము
క్	+	ౠ	=	కౄ	ఋత్వదీర్ఘము
క్	+	ఎ	=	కె	ఎత్వము
క్	+	ఏ	=	కే	ఏత్వము
క్	+	ఐ	=	కై	ఐత్వము
క్	+	ఒ	=	కొ	ఒత్వము
క్	+	ఓ	=	కో	ఓత్వము
క్	+	ఔ	=	కౌ	ఔత్వము

ఇట్లు వ్యంజనము లన్నియును - అ - ఆదిప్రాణములతో జేరి యుచ్చరింప బడుచున్నవి

కఖగఘఙ చఛజఝఞ టఠడఢణ తథదధన పఫబభమ యరఱలవ శషసహళ ఇవి హల్లులు

	క వర్గములు	
క ఖ గ ఘ ఙ	—	క వర్గము
చ ఛ జ ఝ ఞ	—	చ వర్గము

ట ర డ ఢ ణ — ట వర్గము
త థ ద ధ న — త వర్గము
ప ఫ బ భ మ — ప వర్గము

ఈ వర్గాక్షరము లిర వదియైదు స్పర్శము ను నామాం తర మీయక్షరములకు గలదు చేజలో గూడి యిరు వది యేడగుచున్నవి

ఖ పరమములు

కవర్గాది విదువర్గముల ప్రథమాక్షరములు అన గా కచటతప అను నైదక్షరములును పరుషములన బడును పరుష మన గరినమని అర్థము. ఉచ్చారణ కరినముగ నుండుట చేతను వర్గాది మాక్షరములగుటచే నొక్కవుక బడుట చేతను నివి పరుషములను సార్థకనామమున బిలువ బడు చున్నవి

గ సరళములు

వర్గతృతీయాక్షరములు గ-జ-డ-ద-బ-ఱు సరళములు ఇవి సుఖోచ్చారణము గలిగి సరళత్వమున నొప్పుటచేత సరళము లన బడుచున్నవి

ఘ స్వరములు

వరములయంగలి రెండవ నాలుగవ ఐదవ అక్షర ములు ఖ-ఘ-ఙ-ఛ-ఝ-ఞ-ర - ఢ-ణ-థ-ధ-శ - ష-భ-మ అను వదునైదును స్వరములు వ్యాకరణ ప్రక్రియ ననుస రించి మార్పునందక స్వరముగ నుండును గాన నివి స్వరము లన నొప్పుచున్నవి

ఐ అంతస్థములు

య-ర-ల-వ లు అంతస్థములు ఇవి నోటియొక్క-లోపలిభాగము నంటి పలుకబడుటచే అంతస్థములని ఎలువ బడుచున్నవి

చ ఊష్మములు

శ-ష-స-హ అను నీనాలుగు అక్షరములును ఊష్మ్ములన బడుచున్నవి

4 వర్ణోత్పత్తి

అ ఆ క ఖ గ ఘు ఙ హ ఇవి కంఠమున బుట్టినవి గాన కంఠ్యములు

ఇ ఈ చ ఛ జ ఝు ఞ య శ ఇవి తాలువుల బుట్టుటచే తాలవ్యములు

ఋ ౠ ట ఠ డ ఢ ణ ర ష ఇవి మూర్ధమున బుట్టుటచే మూర్ధన్యములు

ఌ ౡ త థ ద ధ న ల స ఇవి దంతముల బుట్టుటచే దంత్యములు

ఉ ఊ వ ఫ బ భ మ ఇవి ఓష్ఠముల బుట్టుటచే ఓష్ఠ్యములు అని ఎలువ బడుచున్నవి

ఏ ఐ లు కంఠతాలవ్యములు

ఓ ఔ లు కంఠోష్ఠ్యములు

వ దంతోష్ఠ్యము అని చెప్ప బడుచున్నవి

ఙ ఞ ణ న మ ఇవి వర్గముల అంత్యాక్షరములు ఇవి నాసిక బుట్టినవగుటచేత అనునాసికములని ఎలువ బడుచున్నవి

5 ఉభయాక్షరములు

పూర్ణానుస్వారము అర్ధానుస్వారము విసర్గము 0 అని చెప్పబడునవి ఉభయాక్షరములు స్వయముగ నీమూడును వాఙ్మయమున నర్ధమునీయజాలవు ఇవి హల్లులతోడను అచ్చులతోడను జేరి యుచ్చరింపబడును అందుచేనివి యుభయాక్షరములన బడుచున్నవి

కం క అం అ

అర్ధానుస్వారమునకు ఉచ్చారణాశ్రయం లేదు

పదములు - విభాగము

కొన్ని యక్షరముల కూడికచే నొక యర్థమును బోధించునది పదము తత్సమములు తద్భవములు దేశ్యములు అన్యదేశ్యములు గామ్యములు - అనునయిదు విధముల పదములు తెలుగున గలవు

తత్సమము

సంస్కృత ప్రాకృత శబ్దములకు దెలుగు విభక్తుల తోడి చేకవలన నేర్పడిన పదము లు తత్సమములు

ప్రథమావిభక్త్యర్థ పత్యయములు చేరుటవలన నేర్పడిన పదములు — రాముడు వనము ధేనువు

ప్రథమైకవచనలోపము - హరి విద్య ద్వీత్వము ఉష్ట్రము - జగత్తు - సువర్ణకము - జగము

2 తద్భవము

సంస్కృత ప్రాకృత శబ్దాకరములలో కొన్ని వర్ణములు లోపించియును కొన్ని వర్ణము లాగమముగ వచ్చియును కొన్ని ఆదేశములయ్యును కొన్ని మార్పునంది యును నేర్పడి సంస్కృత ప్రాకృత పదసంబంధమును ఊహా గోచరముగ జేయు పదములు తద్భవములు

భోజనమ్ - బోనము - జ లోపించినది

రథ - అరదము - అ ఆగమమయినది

అంగణమ్ - అంకణము - క - ఆదేశమయినది

శుచి - చిచ్చు - వర్ణము మార్పు కలిగినది

3 దేశ్యము

తెలుగుదేశములో వ్యవహారములో నుండు పదములు దేశ్యములు

ఊరు పేరు కోత

4 అన్యదేశ్యములు

ఇతరదేశ ములలో వ్యవహారమున నుండు పదములు గ్రహింప బడి తెలుఁగు భాషాపదములతో జేరి వ్యవహరింప బడు పదములు అన్యదేశ్యము లు బిడారు ఫసలీ కార్డు

5 గ్రామ్యము

లక్షణవిరుద్ధంబగు భాష గ్రామ్యము అన గా అనాగర కుల అసభ్యవ్యవహారములగు పదములు అని యర్థము ఇట్టి

పదములు కావ్యముల నుపయోగింపరాదు కాని పెద్దలు
వ్యవహరించిన మాట గ్రామ్యమైనను గ్రహింపనగును
వస్తాడు తెస్తాడు
కఱకంఠుడ జీగట్టి

---

6 ప్రకృతి - వికృతి

ప్రకృతి వికృతులను గ్రహింపుము

అంత ఫరము — అంతిపురము
అక్షరము — అక్కరము
అప్సరస — అచ్చర
ఆకాశము — ఆకసము
ఆజ్ఞప్తి — ఆనతి
ఆధారము — ఆదరువు
ఆహారము — ఓగిరము
ఉపాధ్యాయుడు — ఒజ్జ
ఋక్షము — రిక్క
ఏకా — ఒక్కటి
ఓష్ఠము — బొడు
కపోల — కడపాల
కర్పూరము — కప్పురము
కాచము — గాజు
కార్యము — కర్జము

కావ్యము — కబ్బము
కుమారుడు — కొమరుడు
కూశ్మాండము — గుమ్మడి

క్షైరవము – కలువ
క్రూరుడు – కూళ
గుణము – గొనము
గృధ్రము – గద్ద
చంపకము – సంపెంగ
చిహ్నము – చిన్నె
ఛాత్రుడు – చట్టు
జ్యోతిషము – జోస్యము
తాంబూలము – తమలము
తామరసము – తామర
తాళము – తాడి
తీరము – దరి
తుషారము – తుంపర
త్రిలింగము – తెలుగు
దోషము – దొసగు
ద్విపటీ – దుప్పటి
నాయకుడు – నాయుడు
నీహారము – నివ్వారి
పద్యము – పద్దెము
వదుషము – బిరుసు
పల్యంక – పల్లకి

పారావతము – పావురము
పురీ – పోలు
పుష్పము – పూవు
పుస్తకము – పొత్తము
పృథివి – పుడమి
పర్యాణము – పయనము
బ్రాహ్మణుడు – బావడు
భాండము – బాన
భృంగారము – బంగారము
మూర్ఖుడు – మొఱకు
మృత్యువు – మిత్తి
మేషము – మేక
యజ్ఞము – జన్నము
యోధుడు – జోదు
రత్నము – రతనము
రుద్రాక్ష – రుద్రాక్ష
వీరుడు – పాఱుడు
విస్మయము – విసుమానము
శుచి – చిచ్చు
వేణి – వేసలి
హంస – అంచ

వాక్యము - విభాగము

కొన్ని వర్ణములు చేరి ఒక అర్థమునిచ్చుచో నట్టి వర్ణ సముదాయమునకు పదమునిపేరు అట్టిపదములు పరస్పర సంబంధము గలిగి అర్థవంతమైనచో నట్టి పద సముదాయము నకు వాక్యము అనిపేరు ఇది కర్త కర్మ క్రియాది పదము లతో గూడియుండును

రాముడు రావణుని సంహరించెను

ఈ వాక్యమున క్రియ - సంహరించెను దీని వ్యాపారము సంహరించుట దీనిఫలము సంహారము చెందుట అనగా చచ్చుట ఈ వ్యాపారమును గావించినవాడు రాముడు ఫలముననుభవించినవాడు రావణుడు

ధాతువుయొక్క వ్యాపారమున కాశ్రయమైనది కర్త క్రియకు ఎవరు ఏది అను ప్రశ్నార్థకములను జేర్చిన వచ్చు సమాధానము కర్తయగును

ధాతువుయొక్క ఫలమున కాశ్రయమైనది కర్మ క్రియకు దేనిని వేనిని ఎవరిని అను ప్రశ్నార్థకములను జేర్చిన వచ్చు సమాధానము కర్మయగును

కొన్నివాక్యములయందు ధాతువుయొక్క వ్యాపార మునకు ఫలమునకు ఆశ్రయ మొకటియే యుండును అనగా కర్మయుండదు కర్మలేనిచో అకర్మకములనియు కర్మ యున్నచో సకర్మకము లనియు చెప్ప బడును

— సామాన్యవాక్యము —

వాక్యమున నొక సమాపక్రియయున్నచో నట్టి వాక్యము సామాన్య వాక్యమన బడు

నత పాడుచున్నది ।

బాలుడు ఆడుకొనుచున్నాడు

— సంశ్లిష్టవాక్యము —

వాక్యమున నొకటిగాని యంతకెక్కుడుగాని యసమాపక్రియలతోగూడి యొక సమాపక్రియగలిగియుండినచో నది సంశ్లిష్టవాక్యమన బడు

రాముడు ఆటలాడి పాటలుపాడి అలసిపోయెను

— మహావాక్యము —

అసమాపక్రియలతోగూడిగాని అసమాపక్రియలు లేకుండగాని సమాపక్రియ లొకటికంటె నెక్కుడుగ నున్నచో నట్టి వాక్యము మహావాక్యమన బడును

సూర్యోదయమైనది వెంటనే పద్మిని వికసించెను

IV

భాషాభాగములు

1 నామవాచకము

రాముడు బాలుడు గుంపు పుస్తకము వివేకము ఈ విదుపదములు నామములను దెలుపుచున్నవి. రాముఁడు – ఇది ప్రత్యేకముగ నొకవ్యక్తి పేరు బాలుఁడు ఇవి యెల్లలఁదఱను సామాన్యముగ దెలుపు పేరు

గుంపు - ఇది సమూహమును దెలుపు పేరు
పుస్తకము - ఇది ఒకవస్తువును దెలుపు పేరు
వివేకము - ఇది ఒకగుణమును దెలుపు పేరు

ఇవియన్నియును నామవాచకములు మనుష్యుని పేరు గాని స్థలము పేరు గాని వస్తువుపేరుగాని మఱియితరములగు పేరులను గాని తెలుపు పదము నామవాచక మనఁబడును

రాముఁడు బాలుడు గుంపు పుస్తకము వివేకము అను నీపదములు నామవాచకములే కాని నామభేదముల దెలుపుచున్నవి

రాముఁడు ప్రత్యేకముగ నొకవ్యక్తి పేరును సంజ్ఞను దెలుపును గాన నిది సంజ్ఞానామవాచక మనఁబఁచున్నది

బాలుఁడు బాలురనందఱను సామాన్యముగ బోధించు పదము కాన సామాన్యనామవాచకమగును

గుంపు — కొంద ఱొకచో గుమిగూడియున్నటులఁ దెలుపుపదము కాన నిది సముదాయనామవాచకమగును.

పుస్తకము — వస్తువును తెలుపును ఇట్టిద్రవ్యముల దెలుపుపదములు ద్రవ్యనామ వాచకములు ఇవి అప్రాణి వాచకములు

వివేకము — గుణమును దెలుపు నామము కాన నిది గుణనామవాచకము ఇది అగోచరము

2

— వచనము —

సంఖ్యను దెలుపునది వచనము ఏకవచనము బహు వచనము అని వచనము రెండువిధములు

పుస్తకము — పుస్తకములు
పగతుఁడు — పగతురు
విలుకాడు — విలుకాఁటు విలుకాండ్రు
క్రొత్తాడు — క్రొత్తాళ్ళు
పేను — పేలు

ఈ నామములు సంఖ్యను బోధించుచున్నవి ప్రథమ శ్రేణియందలి పుస్తకము మున్నగు నామములు ఒక సంఖ్యను దెలుపు చున్నవి ద్వితీయ శ్రేణియందలి పుస్తకములు మున్నగు నామములు ఒకటికంటె నెక్కుడు సంఖ్యను బోధించు చున్నవి ఏకత్వమును బోధించు నామము లేక వచనములు బహుత్వ సంఖ్యను బోధించు నామములు బహు వచనములు

డు ము వు అను ప్రత్యయము లేక వచనములు
లు - అను ప్రత్యయము బహువచనము
కొన్ని బహువచనములు రూపభేదముల నందును

పగతుఁడు — పగతురు
అల్లుఁడు — అల్లుఱు
నెయ్యుఁడు — నెయ్యురు

ఇందు బహువచనము లకారమునకు బదులుగ రకారము వచ్చినది

పగతాదుల బహువచన లకారమునకు రేఫంబగు

గండడు — గండండ్రు
మిండఁడు — మిండండ్రు
విలుకాఁడు — విలుకాండ్రు

ఇందలి ఏకవచనములు డు అంతముగాఁగలవి ఇట్టి నామముల బహువచన లకారమునకు రేఫమును పూర్ణబిందు పూర్వక డకారమును వచ్చును

గండలు – గండరు – గండండ్రు

విలుకాఁడు – విలుకాఁఱు

వేటకాఁడు – వేటకాఁఱు

ఇందు బహువచనమున ఆలఘు రేఫము వచ్చినది

ఆలు – ఆండ్రు

చెల్లెలు – చెల్లెండ్రు

కోడలు – కోడండ్రు

ఇట్టిపదముల బహువచన లకారమునకు రేఫమును పూర్ణబిందు పూర్వక డకారమును వచ్చును

గుండు – గుండులు – గుండ్లు

కాలు – కాలులు – కాళ్ళు

ఇట్టి పదములు బహువచనమునఁ ఉత్వలోపము బహుళముగ నందును.

సాధారణముగ డ – ల – ఱ – ర – ళ యుత్వము నకు లోపంబగును

క్రొత్తాడు – క్రొత్తాడులు – క్రొత్తాళ్ళు – క్రొత్తాళ్లు

ఊరు – ఊరులు – ఊళ్ళు – ఊళ్లు

ఇటుల సంయుక్తములయిన డ – ల – ర లకు ఉదంతములకు అలఘు లకారము బహుళముగనగు

కొలను — కొలఁకులు

మాగ్గిను — మాగ్గిఁకులు

ఇచట బహువచనముల–ను – వర్ణమునకు బదులు–ఱు–వచ్చి చేరినది పిదప బహువచనమును బోధించు–లు–వచ్చినది

రేను — రేఱులు

గోను — గోఱులు

ఈ నామముల బహువచనముల–ను వర్ణమునకు బదులు ఱు – వచ్చి చేరినది

చేను — చేలు

పేను — పేలు

మీను — మీలు

ఈ నామముల బహువచనముల–ను–వర్ణములోపించి బహువచన ప్రత్యయము – లు – వచ్చినది

రేయి — రేలు

ఱాయి — ఱాలు

వాగ్యి — వాగ్లు

ఈనామముల బహువచన రూపముల –యి–లోపించి–లు–వచ్చి చేరినది ఇట్టి పదముల అంతిమాక్షర లోపంబగు

ఆవు – ఆవులు – ఆలు

చుట్టము – చుట్టములు – చుట్టలు

ఇట్టిపదముల అంతిమాక్షరలోపంబు బహుళంబుగనగు

హరి – హరులు

గిరి – గిరులు

కవి – కవులు

ఇందలి ఏకవచనములు ఇకారాంతములు బహు వచన రూపమున ఉకారాంతములయి నవి

మఱికొన్ని రూపములు

వాజి – వాజులు
కలికి – కలుకులు
ములికి – ములుకులు
పందిరి – పందిరులు
పిడికిలి – పిడికిళులు
రాపిడి – రాపిడులు
భామిని – భామినులు

3
లింగము

నామముల స్త్రీ పురుషాది జాతిభేదములను దెలుపు నది లింగము

రాముఁడు కృష్ణుడు – ఇవి పురుషజాతిని దెలియఁ జేయుచున్నవి

సీత – రుక్మిణి – ఇవి స్త్రీజాతిని దెలుపుచున్నవి

బిడ్డ దూడ అందము – ఇవి స్త్రీపురుషుల నుభయ సాధారణముగఁ జెప్పుచున్నవి

ఆవు కాకి ఇల్లు – ఇవి పశుపక్ష్యాదులను జడము లను బోధించుచున్నవి.

ఇట్లు ఈనామములు జాతిభేదములను బొందుచున్నవి

పురుషజాతిని దెలుపు నామములు పుంలింగములు ఇవియే మహాదర్థకములు

మహతీ అనగా స్త్రీజాతిని దెలుపు నామములు స్త్రీ లింగములు ఇవియే మహత్యర్థకములు స్త్రీ పురుషుల నుభయసాధారణముగ దెలుప్ర పదములు మహన్మహత్యర్థకములు

పశుపక్ష్యాదులను అప్రాణివాచకములను బోధించు శామములు అమహత్యర్థకములు

V

భాషాభాగములు

1 క్రియ

చదువు — తిను — వ్రాయు

ఇవి పనులను దెలుపు పదములు ఇట్టి పదములను క్రియలందురు క్రియకు ధాతువని నామాంతరము గలదు

చదువు - అను ధాతువుయొక్క అర్థమేమి? వ్యాపార రూపము గ చదువుట యనియు ఫలరూపమున చదివినయంశమును గ్రహించుటయనియు రెండర్థములు కలవని తెలియవగును ఇటులే ప్రతిధాతువునకును రెండర్థములుండును ధాతువునకర్థములగు వ్యాపారఫలములు భిన్నాశ్రయార్థములయిన నచో నాక్రియ సకర్మకమగును ఏకాశ్రయమైనచో అకర్మకమగును

చదివి వచ్చి తిని ఇవి పూర్వార్థము నీయుచో క్రియలు ఇట్టి క్రియలను అసమాపక క్రియలందురు

చదివెను వచ్చెను తినును - ఇవి పూర్తి అర్థము నిచ్చుచున్నవి ఇట్టి క్రియలకు సమాపక క్రియలని పేరు

A C No.

క్రియలు సకర్మకములు అకర్మకములు సమాపక ములు అసమాపకములు అను భేదములనందును

2

కాలములు

వర్తమానకాలము

నేను చదువుచున్నాను — మేము చదువుచున్నాము
నీవు చదువుచున్నావు — మీరు చదువుచున్నారు
వాఁడు చదువుచున్నాడు — వారు చదువుచున్నారు

ఈ వాక్యముల యందలి క్రియావ్యాపారములు చదువుటయే ఈ వ్యాపారమును బోధించు ధాతువు చదువు ఇందు వ్యాపారము ప్రారంభింపఁబడి ఇంకను ముగియకుండ సాగుచునే యున్నటు లర్థమగుచున్నదిగదా ఇటుల ఆరంభింపఁబడిన ఒకపని ముగియకుండ సాగుచునే యున్నటుల బోధించు క్రియలను వర్తమానకాలిక క్రియలని పేరు

వర్తమానకాలమును బోధించు ధాతువునకు ఉన్న అను రెండక్షరములు పరమగును

ఈ రెండక్షరములు పరమగునపుడు చు అను అక్షరమును ముందిడుకొనును

పిదప ఉత్తమపురుషమున ను - ము లును
మధ్యమపురుషమున పు - రు లును
ప్రథమపురుషమున డు రు లును
అంతమున ఆగమముగ వచ్చిచేరును

ఇటులంతాగమంబగునపుడు ఉన్న అనుబంధము నకు దీర్ఘంబగ

భూతకాలము

నేను చదివితిని – మేము చదివితిమి

నీవు చదివితివి – మీరు చదివితిరి

వాఁడు చదివెను – వారుచదివిరి

ఇందలి ధాతువు చదువు ఈధాతు వ్యాపారము ప్రస్తుతము జరుగుచుండుటలేదు పూర్వము జరిగిపోయినది ఇటుల గడచిపోయిన కాలమందున్న పదార్థమునందలి వ్యాపారమును బోధించు క్రియలకు భూతకాలిక క్రియలని పేరు

భూతంబున ధాతువున కిత్వంబగు ఇకారముమీఁది క్రియా విభక్తుల కిత్వంబగు

చదువు – ఇత్వము కలుగగా చదివి అగును

చదివి + ను } ను రు లు క్రియా విభక్తులు కాన
చదివి + రు } ఇత్వము కలుగగా

చదివి + ని చదివి + మి – అనియగును క్రియా విభక్తికి ముందు తి వర్ణకంబు ఉత్తు మధ్యమపురుష ముల యందు కాఁగా చదివితిని చదివితిమి చదివితివి చదివితిరి – అను రూపములుగ నగును

ప్రథమైకవచనమున ఎను వర్ణకంబగు కాఁగా చదివెను అని అయినది చదివిరి బహువచనరూపము

భవిష్యత్కాలము

నేను చదువఁగలను – మేము చదువఁగలము

నీవు చదువఁగలవు – మీరు చదువఁగలరు

వాఁడు చదువఁగలఁడు – వారు చదువఁగలరు

ఇందలి క్రియావ్యాపారములనుబరికింతము ఈవ్యాపారములు ఇంతకుముందు లేకుండుటచేతను ఇప్పటికి ప్రారంభింపఁబడకుండుటచేతను ఇంతకుఁ దరువాత నగునవగుటచేతను రాబోవు కాలమందుండు పదార్థములను బోధించుచున్నవని తెలియవలయునుగదా ఇట్టి ధాతువులే భవిష్యత్కాలికములు

భవిష్యత్కాలికధాతువులకు కల అనుబంధమగును అగుచోనుగాగమంబగు

చదువు + కల – ధాతువు తుదియుత్వమునకు అత్వంబగు అగుచో

చదువు + కల – కల వచ్చుచో నుగాగమంబగు

చదువ + న్ + కల – అనియగును

ద్రుతకార్యము అనఁకా ద్రుతముమీఁది పరుషములకు సరళములగు ఆదేశ సరళములకు ముందున్న ద్రుతమునకు బిందు సంశ్లేషములు విభాషనగు దీనినిబట్టి చదువఁగల' అని రూపమును బొందును పిదప క్రియావిభక్తులు చేరఁగా బైని చూపిన రూపముల నందును

తద్ధర్మకాలము

రత్నము ప్రకాశించును — దీనిని బట్టి రత్నము యొక్క సహజధర్మము ప్రకాశించుటయని తెలియుచున్నది

పక్షులు ఎగురును - దీనిని బట్టి ఎగురుట పక్షుల స్వభావమని తెలియుచున్నది

ఇప్పుడు వా డింట నుండును - ఇది యూహను దెలుపు చున్నది

తద్ధర్మమున దాని సహజధర్మమని యర్థము దీనికిఁ గాలవివక్షలేదు మూ డుకాలములలో దేనిని వలసిన దానినే బోధింప గలదు

ఉదా ఉందునా ? పోదునా

సర్వంబునం దీశ్వరుఁ డుండును
మేననిప్పుడు పులకలు వొడమెడి
వాఁడు తేపువచ్చును
శుభంబగుగాక

నేను చదువుదును — మేము చదువుదుము
నీవు చదువుదువు — మీరు చదువుదురు
వాఁడు చదువును — వారు చదువుదురు

ను ము వు ఱు - ఇవి క్రియావిభక్తులు ఇవి పర మగునపుడు తద్ధర్మకాలిక క్రియలకు దుగాగమంబగు ప్రథమైక వచనమునకు ఈ యాగమంబు లేదు ను వర్ణంబు వచ్చును ఉత్తమ మధ్యమ పురుషములను ప్రథమాబహు

వచనమునను ఎదగాగమంబగు ప్రథమైక వచనమున
ఎడు ఎడి ఆగమంబులగు

నేను చదివెదను — మేము చదివెదము
నీవు చదివెదవు — మీరు చదివెదరు
వాఁడు చదివెడును — వారు చదివెదరు

అని రూపములును నగును

బాల వ్యాకరణ సూత్రములు

వర్తమానంబున లట్టగు
భూతంబున లిట్టగు
భావి నిల్పట్టగు
తద్ధర్మాదులందు లాట్టగు

3 అర్థకములు

(క) భావార్థకము

చదువు — ఈధాతువ్యాపారము — చదువుట
వండు — ఈధాతువ్యాపారము — వండుట
తిను — ఈధాతువ్యాపారము — తినుట

ధాతువులు వ్యాపారరూపమగు నర్థమును బోధించు నవుడు-ట-అను ప్రత్యయముతో జేరియున్నవి

ఇట్లు-ట-అను-ప్రత్యయముతోఁ జేరి వ్యాపార రూపమగు నర్థమును బోధించుధాతువులు భావార్థకములు

(ఖ) వ్యతిరేక భావార్థకము

చదువు — చదువమి

వండు — వండమి

ఇచ్చట ధాతువులకు - మి - అను ప్రత్యయము వచ్చి చేరినది. ఈ ప్రత్యయము వ్యతిరేకార్థమును బోధించుచున్నది

ధాతువులకు - మి - అను ప్రత్యయము చేరిన వ్యతిరేకభావార్థకము లనఁబడును

(గ) క్త్వార్థకము

రాముఁడుదయమునఁనే లేచి కాలకృత్యముల దీర్చి కొని స్నానముచేసి చదువుకొని పాఠశాలకుఁ బోయెను

రాముఁడుచేసిన పనులిచట చాలగలవు పలువ్యాపారములకు కర్త రాముడొక్కఁడే తుది వ్యాపారమును బోధించు క్రియ పోయెను. పూర్వకాలిక వ్యాపారబోధకములగు లేచి స్నానముచేసి చదువుకొని ఈక్రియలు ఇకారాంతములుగ నున్నవి. ఈవ్యాపారములకును గర్త రాముఁడే ఈధాతువు లర్థమును పూర్తిచేయుటలేదు కాన నివి అసమాపకక్రియలు పోయెను అనునది సమాపకక్రియ ఈ అసమాపకక్రియ లన్నియును సమాపకక్రియతో నన్వయ రూపమగు సంబంధమును గలిగియున్నవి ఇట్టి భూతకాలిక అసమాపకక్రియలు క్త్వార్థకములు

సమానాశ్రయంబులం బూర్వకాలంబు నందివర్ణకం బగు ఏకాశ్రయంబగు క్రియలలోపల నెయ్యది పూర్వకాలి

కంబగు లెద్వాచియగు ధాతువున కివర్ణకంబగు ఇదియె క్త్వార్థంబునా బడు

(ఘ) వ్యతిరేక్త్వార్థకము

చదువ — చదివి — చదువక

వండు — వండి — వండక

తిను — తిని — తినక

చదువు వండు తిను — ఇవి ధాతువులు

చదివి వండి తిని — ఇవిక్త్వార్థకములు

చదువక వండక తినక — ఇవి క్త్వార్థక క్రియలకు వ్యతిరేఖములుగ నున్నవి ఈక్రియలకు - క - అను ప్రత్యయము వచ్చి చేరినది

ఇట్లు ధాతువులకు - క - ప్రత్యయము చేరినచో వ్యతిరేక క్త్వార్థకములగును

(ఙ) శతర్థకము

ఆడుచుంబాడుచున్నాడు

ఆడుచుం బాడెను

ఆడుచుం బాడఁ గలఁడు

ఇందలి సమాపక క్రియలు వరుసగా వర్తమాన భూత భవిష్యత్కాలముల బోధించుచున్నవి కాని ఆడుచు అను అసమాపక క్రియ వర్తమాన కాలికమైయున్నది సమాపక క్రియతో నన్వయరూపమగు సంబంధమును గలిగియున్నది

ఇది ద్రుతమంతమందు గల-చు-అను ప్రత్యయముతో జేరి యున్నది ఇట్లు-చున్-అను ప్రత్యయముతో జేరి వర్తమాన కాలికములగు అసమాపక క్రియలు కర్తర్థకములు

(చ) తుమున్నర్థకము తున్ప్రత్యయములు కనపడుచున్నవి

రాముఁడు చదువనుఁ బోయెను
చదువన్ బోయెను
చదువఁ బోయెను

ఇందలి యర్థములను జూడఁగా రాముఁడు చదువుట కొఱకు బోయెను అని తెలియుచున్నది సంస్కృతమున గంతుమ్ భోక్తుమ్ మున్నగు తుమున్నంతములకు వెళ్ళుట కొఱకు తినుట కొఱకు అని అర్థములు ఇట్లు కొఱకు అను నర్థమును బోధించుచు - అన్ - ప్రత్యయముతో జేరిన ధాతువులు తుమున్నర్థకములు

తుమర్థంబున ను జీ యగు
చదువు + ను - ధాతువు తుదియుత్వంబున
కత్వంబగు - కాఁగా
చదువను - చదువన్ అని యగును

రాముఁడు చదువ గృష్ణుఁడు వచ్చెను.

ఇందు కృష్ణుఁడు వచ్చెను భూతకాలమును బోధించుచున్నది వాఁడు ఎట్టిస్థితిలో వచ్చెనో తెలియదు వానిరాఁక

జ్ఞాపక ముండుటలోఁజుకు రాముఁడు చదువన్ అనఁగా చదువు చుండఁగా కృష్ణుఁడు వచ్చెను అని చెప్పఁబడినది

ఇట్టి యెడలను ధాతువునకు – ను – ప్రత్యయంబగు ఇదియే భావలక్షణంబు నాఁ బరు భావలక్షణంబు నా నన్య క్రియకు లక్షణభూతంబగు క్రియ

(ఛ) చేదర్థకము

విద్యార్థులు చదివినఁ గృతార్థు లగుదురు

ఈ వాక్యార్థము – విద్యార్థులు చదివినచో చదివి నట్లయిన – అని తెలియుచున్నది ఇట్టి అర్థమును బోధించు చదువు అను ధాతువునకు – నన్ – అను ప్రత్యయము వచ్చి చేరినది ఇట్లు వీని – చో – అయిన అను నర్థములను బోధించునపుడు ధాతువునకు – నన్ – అను ప్రత్యయము వచ్చును సంస్కృతమున – చేత్ – అను ప్రత్యయము ననుసరించి తెలుఁగున నీ క్రియలకు చేదర్థకములని పేరు వచ్చినది

(జ) ఆనంతర్యార్థకము

సూర్యుఁ డుదయించుటఁ బద్మములు వికసించె
జాబిలితో తెంచుటఁ గువలయంబులు వికసిల్లె

ఇందు పద్మములు వికసించుటకు సూర్యుఁడును కలు వలు వికసిల్లుటకు చంద్రుఁడును ఉదయించుటయే కారణము ఇట్టి కారణమును దెలుపు ధాతువులు ఉదయించు తో తెంచు అనునవి ఈధాతువులకు ద్రుతాంతక మువర్ణకంబయినది

కారణము ప్రకాశితమైన యనంతరమందే కార్యము గలిగినేని కారణ క్రియావాచకము దృష్టాంతక దువర్ణకం బగు ఇదియే అనంతర్యార్థకము

(ఝ) ప్రేరకార్థకము

చదువుచున్నాను — చదివించుచున్నాను
వండుచున్నాను — వండించుచున్నాను

చదువుచున్నాను వండుచున్నాను - అనగా నా కొఱకు నేనుస్వయముగ చదువుచున్నాను లేక వండు చున్నాను అను సర్థములు స్ఫురించును ఇంచు - అను ప్రత్య యముతో జేరిన నీధాతువులు - నేను మఱియొకనిచే నా వ్యాపారములు చేయించుచున్నాను - అను నర్థమును స్ఫురింపఁజేయుచున్నవి ఇట్లు తాను స్వయముగ జేయు వ్యాపా రములను బోధించు క్రియలు స్వార్థకములు ఒక వ్యక్తి మఱి యొక్క వ్యక్తిచే నా వ్యాపారమును జేయించుచున్నాడు అనునర్థము బోధించునపుడు - ఇంచు - అను ప్రత్యయము తోడి క్రియలు ప్రేరణార్థకములు

తనకొఱకు గాకపోయినను తాను స్వయముగ జేయు వ్యాపారములను బోధించు ధాతువులు స్వార్థకములు - వచించు వాడువచించుచున్నాడు అనుటలో వచించునది స్వయముగ నావ్యక్తియే ఇటులొక్కొకచో - ఇంచు - అను ప్రత్యయము స్వార్థక క్రియలకునునగు

వచించు — వచింపించు

నిర్మించు — నిర్మింపించు

వచించు నిర్మించు — ఇవి స్వార్థక క్రియలు

ఇంచు – ప్రత్యయముకో జేరినవి వచింపించు నిర్మింపించు – ఇవి ప్రేరణార్థకములు మతియొక – ఇంచు – ప్రత్యయము ఆగమమైనది ఇట్లు ప్రేరణార్థకమగు – ఇంచు – ఆగమమగునపుడు ఏమిజరిగినది ? స్వార్థక ఇంచు – ప్రత్యయమందలి చకారము పకారమయినది

ప్రేరణేంచుక్కు– పరమగునపుడు స్వార్థకేంచుక్కు– చకారంబు పకారంబగు.

పూను — పూనుచు పూనించు

తేలు — తేలుచు తేలించు

పూను తేలు అను సీ ధాతువులకు చుక్ – ఇంచుక్ అను ప్రత్యయములతోడి రెండు రూపములు గలవు ప్రేరణమున – ఇంచుక్ – అను ప్రత్యయమాగమ మగునని తెలిసికొంటిమి కొన్నియెడల – చు – ఆగమంబగు ఇది బహులము అసంయుక్తములయిన న – ల – డ – ర లకు చుగాగమంబు ప్రేరణంబున బహుళంబుగా నగు

మాను — మానుపు

మను — మనుపు

ఇట్టి పదములకు ప్రేరణార్థమున పుగాగమంబగు

ధాతువులకు ప్రేరణమున ఇంచుక్ చుక్ పుగాగమంబులు పరములగునపుడు కొన్నివర్ణము లధికముగ జేరుటయుఁ గొన్నివర్ణములకు బదలుగఁ గొన్నివర్ణములు వచ్చుటయుఁ గొన్నివర్ణములు లోపించుటయు నగును

ఉదా అగు — కావించు
నొచ్చు — నొంచు
అడగు — అడచు అడగించు

(ఇ ఆత్మనేపదార్థము

నేను చదువుకొనుచున్నాను పండుకొనుచున్నాను

ఇందు చదువు వండు ధాతువులకు కొను అనుధాతువు వచ్చి చేరినది అందుచేత చదువుకొను అను రూపము నందినది చదువుకొను అనుటలో చదువు విషయమును దాను స్వయముగ నవగాహన మొనరించుకొనుటకు దాను చదువుకొనుచున్నాడు అను నర్థము స్ఫురించును చదువు ఇది ధాతువు దీని వ్యాపారము చదువుట ఫలము చదివిన విషయమును గ్రహించుట అట్టి ఫలమును కర్తయే పొందినట్లు ఇచట దెలియుచున్నది కాబట్టి క్రియాఫలము కర్తనే చెందునట్లు చెప్పుటకు ధాతువు కొను ధాతువుతో చేర్చఁబడును ఇదియే ఆత్మనేపదార్థము కొనుధాతువు పరంబగునపుడు ధాతువునకిత్వంబు బహుళంబుగానగు అందుచే వండుకొను వండికొను అని చెప్పనగును

క్రియాఫలంబు కర్తృగామి యగుచో గొను ధాతు వను ప్రయుక్తంబగు

ఇదియే యాత్మనే పదార్థంబని వ్యవహరింతురు

(ట) పరస్మైపదము

ఆత్మనే పదార్థమున క్రియాఫలము కర్తనే చెందు నట్లు చెప్పఁబడును

వాడు చదువుకొనుచున్నాడు

వాడు చదువుచున్నాడు అనుటలో చదువుటవలన ఫలమును కర్తయే పొందుటలేదు ఇతరులుగూడ నాఫల మును బొందుచున్నారు స్వార్థకమునకును దీనికిని జెప్పఁ దగినంత భేదములేదు

ఇట్టి ధాతువునకు పరస్మైపదము అందురు

ధాతుభేదములను గుర్తింపుము

తినఁట	తెలియఁ
వినఁ	చదివిన
వ్రాయమి	చదువుడు
చదువుచు	వినన్
విని	కనుఁడు
చదువఁ	తన్ను
చేయుదుము	నిర్మింపించు
చేయుము	వీక్షించు

చదువుకొను	వండికొను
వచించు	వినెను
గ్రహించు	వ్రాయుచున్నాము
నవ్వించు	పాడుచున్నది
చెప్పించుకొను	ఆడెను
పోవుచు	ఆడను
వచ్చి	చేయించు
చేయక	చూతము
వినుచున్నాడు	చేయుచున్నాను
చంపెను	పోఁగలదు
నమ్మగలఁడు	ఆడుచు
చేయును	పాడి

VI బాషాభాగములు

1 సర్వనామము

రాముఁడు మంచిబాలుఁడు వాఁడు ప్రతిదినము బడికి పోవును

ఇచ్చట వాడు అనుపదము రాముఁడు అను నామ వాచకమునకు బదులుగా వాడఁబడినది ఇట్లు నామవాచక ములకు బదులుగా నుపయోగింపఁబడు పదములకు సర్వనామ ములు అనిపేరు

నేను — మేము — మనము — ఉత్తమపురుష
నీవు — మీరు — మధ్యమపురుష
వాఁడు అది వారు అవి — ప్రథమపురుష

ఈ సర్వనామములు పురుషసర్వనామ లు
నీ నా తన మన — అను నీ నాలుగను మహత్
అమహత్ మహతీవాచకముల నెద్దానినేని దెలుపును
ఒక వస్తువును గాని ఒక ప్రాణిని గాని నిర్దేశించి చెప్పు
నది నిర్దేశక సర్వనామము దూరముగ నున్నప్పుడు వాఁడు
అది అవి యనియును సమీపముగ నున్నచో వీఁడు ఇది
ఇవియనియును నిర్దేశించి చెప్పును గాన నివి నిర్దేశక సర్వ
నామములు

ఎవఁడు త్రవ్వుకొనిన గోతిలో వాడే పడును

ఇందు ఎవఁడు వాఁడు అనునవి పరస్పర సంబంధము
గల సర్వనామములు కావున నిట్టివి సంబంధ సర్వనామ
ములు అన బడుచున్నవి

ఎవఁడు ఎవరు ఎందఱు ఏది ఎంత మున్నగు పది
ములు ప్రశ్నావాచకములు ఇవి ప్రశ్న సర్వనామములనఁ
బడుచున్నవి

ఒకటి రెండు వంద వేయి ఒక్కఁడు అందఱు
మున్నగు నిట్టి పదములు సంఖ్యను బోధించునవి కావున
సంఖ్యా సర్వనామములు అని వ్యవహరింపఁబడుచున్నవి

2

విశేషణము

రంగ డు మంచిబాలుఁడు
అదిచాల పెద్దయిల్లు

దాసు ధనవంతుఁడు
దిగుడు బావి నీరు త్రాగరాదు
పాండవులలో నగ్గనుఁడు మూడఁవవాడు
నేను చెప్పు మాట వినుము
గుట్టము వడిగా పరుగెత్తగలదు

ఈవాక్యములందు మంచిబాలుఁడు పెద్దయిల్లు ధనవంతుఁడు దిగుడుబావి మూడవవాఁడు చెప్పుమాట వడిగా అనునవి గుణములను దెలుపుచున్నవిగదా ఇట్లు గుణములను దెలుపు పదములు విశేషణములు నామవాచకముల లింగ వచన విభక్తులను బట్టి విశేషణములు రూపభేదముల బొందును

మంచి తెల్లని – గుణవాచకములు
ధనవంతుఁడు ధీరురాలు – ద్రవ్యవాచకములు
చూపుడువ్రేలు పంటకాపు – క్రియావాచకములు
ద్వితీయ డు – సంఖ్యావాచకములు
రెండవరము చెప్పుమాట – క్రియాజన్యములు
వడిగా – క్రియావిశేషణము

3
అవ్యయము

చాలా – ఊరక – అపుడు

ఈ పదములు నామములా? కాదు క్రియలా? కాదు విశేషణములా? కాదు సర్వనామములా? కాదు

మఱి యేభాషాభాగమునకుఁ జెందును ఇట్టి పదము లేవిధ ముగను వ్యయము చెందవు కావున అవ్యయము లనబడు చున్నవి ఇవి లింగ వచన విభక్తి శూన్యములు

ప్రతిపదోక్తములు

కాబట్టి కోసము వెంట అటులు ఆవల మిక్కిలి మున్నగు లింగవచన విభక్తి శూన్యములగు పదములు ప్రతి పదోక్తావ్యయములు

లాక్షణికములు

ప్రదేశము అవమానము – మున్నగు ఉపసర్గలతో గూడిన విలాక్షణి కావ్యయములు

4 భాషాభాగములను గుర్తింపుము

అపుడు	నల్లకలువ
కోసము	పాపము
అకట	కలిమి
సంహారము	నాయకుడు
నిదానము	ప్రియురాలు
ప్రాతఃకాలము	గంగానది
చెప్పచున్నమాట	హరిణము
తృతీయము	యువతి
వంటబ్రాహ్మణుడు	కళత్రము
ధనికురాలు	కేలు
చిఱునవ్వు	చేయుము

సుందరుఁడు	వచ్చుచు
ఒకటి	కొట్టినన్
వారు	ఇచ్చితిని
మేము	ఆడుకొను
ఎవడు	పాడుట
ఎందఱు	చేయుము
పలువురు	వినఁగలఁడు

VII

ద్రుతము - ద్రుతప్రకృతికము - కళ

నకారంబు ద్రుతంబు ద్రుతమంతమందుగల పదములు ద్రుతప్రకృతికములు శబ్దములలో సహజములుగానివియును ప్రత్యయాత్మకము ఆగమాత్మకము అవ్యయాత్మకము నయినవియును లోపించినను పదములయొక్క అర్థాదులకు భంగము గలిగింపఁజాలనియును నగు నకారము ద్రుతము ద్రుతము పొల్లురూపమునగాని ఉత్వవిశిష్టమైగాని యుండనగును ఉండవలయుననిన నుండునదియును బోవలయున్న బోవునదియునునై యుండవలయును

ప్రత్యయాత్మకమైన నకారము - నేను ధనమును చదువుచున్నాను చదువఁగలను

ఆగమాత్మకము - నన్నును నాచేతను చదువుచును

అవ్యయాత్మకము – అన్నయును తమ్ముండును మఱియును

మున్నగు ఉదాహరణములను గ్రహింపవలయును

ద్రుతప్రకృతికము

ద్రుతమంతమందు గల పదములు ద్రుతప్రకృతికములు

డు – ము – వు – లు – కై – పట్టి – యొక్క – సంబోధన ఇవిగాక తక్కిన విభక్తులును
ఉత్తమపురుష ఏకవచనములును

చదువుచున్నాను చదివితిని చదివగలను చదువుదును చదివెదను

భూతకాలిక ప్రథమపురుష ఏకవచనము – చదివెను

తద్ధర్మార్థక ప్రథమపురుష ఏకవచనములు – చదువును చదివెడును

నేను నాను – అను సర్వనామములును
ఎడు త – వర్ణకంబులును
ప్రసన్నులయ్యెడు బ్రోచుతన్

శత్రర్థకములును – చదువుచున్ తినుచున్
తుమున్నర్థకములును – చదువన్ తినన్
అనంతర్యార్థకములును – చదువుడున్
చేదర్థకములును – చదివినన్

వలెన్ – పోలెన్ మొదలగు శబ్దములును ద్రుతప్రకృతికములని తెలియవలెను

కళలు

ద్రుతమంత మందులేని పదములు కళలు పైన చెప్పఁబడినవి గాక ఇతరములు కళలు

VIII

కారకము

క్రియతో నన్వయమును బొందునది కారకము కర్తృకర్మనంచును కర్మార్థమునందును ఆయా విభక్తులనుబొందిన పదములు కర్తలుగను కర్మలుగను ఆయా క్రియలకో నన్వయించును ఇట్లు క్రియతో నన్వయరూపమగు సంబంధమును దెలుపునది కారకము కారకమనఁగా విభక్తి ఫలితమని అర్థము ఏయే యర్థములం దేయే విభక్తులువచ్చునో ఇందు తెలియును

ప్రత్యయములు	—	విభక్తులు
డు ము వు లు	–	ప్రథమావిభక్తి
నిన్ నున్ లన్ కూర్చి గుఱించి	–	ద్వితీయ
చేతన్ చేన్ తోడ తోన్	–	తృతీయ
కొఱకున్ కై	–	చతుర్థి
వలనన్ కంటె పట్టి నుండి	–	పంచమి
కిన్ కున్ యొక్క లోఁ లోపలన్	–	షష్ఠి
అందున్ నన్ ఇందున్	–	సప్తమి

కారకములు కర్తృ కర్మ కరణ సంప్రదాన – అపాదాన అధికరణ కారకములని ఆఱు విధములు

1 ప్రథమా విభక్తి

రాముఁడు వనము ధనువు - ఇవి నామములు ఒక్కొక నామమున కొక్కొక నిత్యమైన అర్థము కలదు దీనినే ప్రాతిపదికార్థమందురు ఇట్టి ప్రాతిపదికార్థమునఁ బ్రథమ యగు

సీత పాటపాడెను - ఇందలి క్రియ పాడెను

పాడినదెవరు? సీత కాబట్టి సీత అను నామము కర్త ఇచట క్రియచేత చెప్పఁబడినది సీత ఇదియే ఉక్తార్థమందురు

రాముని చే రావణుఁడు సంహరింపఁబడియె.

ఈ వాక్యమునఁ గ్రియ చే చెప్పఁబడిన పదము రావణుఁడు

ఓ రాముఁడా ఓ రావణుఁడా - ఇది సంబోధన ప్రథమావిభక్తి ప్రాతిపదికార్థము నందును ఉక్తార్థమునందును సంబోధనార్థము నందును నగు

2 ద్వితీయావిభక్తి

రాముఁడు పుస్తకమును చదివెను

రాముని చేత పుస్తకము చదువఁబడెను

మొదటివాక్యమున కర్త రాముఁడు కర్మ పుస్తకము అందుచే దీనికి ద్వీయా విభక్తి ప్రత్యయము వచ్చినది ఇదియే కర్మకారకము కర్మంబున ద్వితీయయగు

3 తృతీయావిభక్తి

రామునిచేత పుస్తకము చదువఁబడెను

ఈ వాక్యమున క్రియ చదువ బడెను చదువఁబడినది పుస్తకము కావున దానికి ప్రథమయయినది చదువుట యను వ్యాపారమున కాశ్రయుఁడు రాముఁడు గాన రామ శబ్దమునకు చేత వర్ణము సిద్ధించినది చేత వర్ణకంబు కర్తకగు ఇదియే కర్త కారకము

ధనము చేత సౌఖ్యంబు గలుగు - సౌఖ్యము గలుగుటకఁ గారణమైనది ధనము ఇట్టి హేతువాచక శబ్దంబునకు చేత వర్ణంబగు ఇదియే కరణకారకము

క్రియాసిద్ధిం బర్యాప్తోపకారకంబు కరణంబు
ఇంద్రుఁడు కర్ణునిచేత దానముంగొనియె
రాజు సేనలతోడవచ్చె
కోలచేత గూలనేసె
కవితిక్కనతోడ సమానులు మతిలేరు
రామునికో లక్ష్మణుండిట్లనియె

మున్నగు ప్రయోగార్థములను విభక్తి ప్రత్యయముల ఉపయోగములన గ్రహించునది

4 చతుర్థీవిభక్తి

పురుషార్థంబు కొఱకు ప్రయత్నింపవలెను.

ఇందు ప్రయత్నించుటకో నుద్దేశము పురుషార్థము ఇట్టి యుద్దేశములందు చతుర్థియయినది ఇదియే సంప్రదాన కారకము

త్యాగోద్దేశంబు సంప్రదానంబు సంప్రదానంబునకుఁ జతుర్థియగు

5 పంచమీవిభక్తి

మైత్రుండు రాజ్యమువలన భ్రష్టుండయ్యె
చోరునివలన భయపడియె
పాపంబువలన నేవగించె
వనమునుండి అరుగుదెంచె

ఇటుల అపాయము భయము జుగుప్స మున్నగునవి వేనివలన కలుగునో వానికి వలన వర్ణకంబగు ఇదియే అపాదానకారకము

మానహానికంటె మరణము మేలు
నీవు వచ్చుటంబట్టి ధన్యుఁడనైతిని

ఇట్లు పంచమీ ప్రత్యయముల ప్రయోగములను గ్రహించునది

6 షష్ఠీవిభక్తి

రాజుయొక్క సేవకుఁడు
రామునియొక్క పుస్తకము

ఇవి సంబంధార్థమును దెలుపుచున్నవి నీకుఁ జెలికాఁడు రామునకు ఇల్లులేదు

ఇవియును సంబంధార్థకమును దెలుపునవే దానములలోపల నన్నదానము గొప్పది కవులలో తిక్కన శ్రేష్ఠుఁడు

ఇవి నిర్ధారణమును దెలుపుచున్నవి ఇట్టి యర్థములందు షష్ఠీ ప్రత్యయములగును

7 స ప్తమీ విభ క్తి

ఘటంబున జలమున్నది
ఘటంబునందు జలమున్నది
రాముఁడిందున్నాడు

జలముండుట కాధారము ఘటము కాన ఆధారవాచ కము నకు స ప్తమీ ప్రత్యయము వచ్చినది ఇదియే అధికరణ కారకము

రాముఁడు గృహమును వెడలెను
రాముఁడు గృహమునుండి వెడలెను
వాఁడు వాహనమ ను దిగెను
వాఁడు వాహనమునుండి దిగెను
వాలినొక్క కోలఁ గూలనేసె
వాలినొక్క కోలతోడ గూలనేసె
వాఁడు పూవులుఁ దెచ్చె
వాఁడు పూవులను దెచ్చె

ఇట్లు ఒక విభ క్తికి మఱియొక విభ క్తియు నొక్కొక్క చోనగునను విషయము జ్ఞ ప్తియం దుంచుకొనవలయును

IX

ప్ర పి భక్తి క ము లు

	కాలు – నాఁగలి – నేయి
ద్వితీయావిభ క్తి –	కాలిని – నాఁగటిని – నేతిని
తృతీయావిభ క్తి –	కాలితో – నాఁగటితో – నేతితో

ఇటులే అన్నివిభక్తుల రూపములయందును కాలు నాగ లి, నేయి అను శబ్దములకు ఆయావిభక్తి ప్రత్యయము లకు ముందు ఇ - టి - తి అను వర్ణకములువచ్చి చేరు చుండును ద్వితీయా తృతీయావిభక్తు లుదాహరణములుగఁ జూపబడినవి

ఇట్లు విభక్తి నిమిత్తకంబులయి కొన్నియెడల ఆదేశ ములుగను గొన్నియెడల ఆగమములుగను నగు ఇ - టి - తి వర్ణకంబులు ఉపవిభక్తు లనఁబడును ఈవర్ణకములతోడి శబ్దములు ఔపవిభక్తికములు

ఇవి ద్వితీయాది విభక్తుల ఏకవచనములకు ముందుం డును విభక్తులకు ముందుండున వగు - చేత నివి ఉపవిభక్తు లనఁబడుచున్నవి

X

శబ్దపల్లవము

ఆకలి + కొను = ఆఁకొను

పడు + ఉండు = పరుండు

ఈ యుదాహరణములను గమనింతము ప్రథమోదా హరణమున ఆకలి యను నామవాచకము కొను అను ధాతువుచేరి ఆఁకొను రూపము దాల్చినది ద్వితీయోదా హరణమున పడు ఉండు అను రెండుధాతువులుచేరి పరుండు అను రూపము దాల్చినది

ఆఁకొను యను పదమునందు ఆకలి యనిగాని కొను అనిగాని అర్థము స్ఫురించుట లేదు పరుండు అను పదము పడు అనిగాని ఉండు అనిగాని అర్థము నిచ్చుటలేదు ఆ రెండు పదములకుఁ జెందని మఱియొక విశేషార్థము అందు స్ఫురించుచున్నది

ఇట్లు ఒకనామము ఒక క్రియగాని లేక రెండును క్రియలుగాని చేరుటవలన ఆ రెండుపదముల లేని యొక విలక్షణార్థము నిచ్చునది శబ్దపల్లవ మనఁబడు

ధాత్వాదులకు ధాతువులను ప్రయుక్తంబులయి విలక్షణార్థాభిధాయకంబులగు ఈ యవి శబ్దపల్లవంబులు నాఁబడు

XI
ఆమ్రేడితము

ఆహా ఇది ఆశ్చర్యమును దెలుపును ఆహాహాయనిన మిక్కిలి ఆశ్చర్యమును దెలుపును మిక్కిలి ఆశ్చర్యమును దెలుపుటకు ఆహా ఆహా యని రెండు వర్యాయము లావద ముచ్చరింపఁ బడినది ఇటులుచ్చరింపఁ బడుటలో రెండవ మారు ఉచ్చరింపఁబడు పదమునకు ఆమ్రేడితమని పేరు

ద్విరుక్తముయొక్క పరభావము ఆమ్రేడిత మనఁబడు

కట్టకడ ఎట్టయెదుట చెల్లాచెదరు మున్నగు పదము లామ్రేడితములు

XII
కృదంతములు

ధాతువులకు విహితంబగు డుఇత్యాది ప్రత్యయంబు కృత్తునాఁబడు కృత్ప్రత్యయములంత మందుగల పదములు కృదంతములు ఈ ప్రత్యయములు పరమగునపుడు సోధార

ణముగా ధాతువుల తుదివర్ణము లోపించును ఒక్కొకచో తత్పూర్వ వర్ణము గూడ లోపించును ఇతరవర్ణములను అదేశములగును

(క) అలుగు మొదలగు ధాతువులకు – క – అను ప్రత్యయము వచ్చును

అలుగు – అలుక పోవు పోక మొలచు – మొలక

(ఖ) కలుగు మొదలగు ధాతువులకు ఇమి ప్రత్యయంబగు

కలుగు – కలిమి, కూరుచు – కూరిమి

(గ) చేయు మొదలగు ధాతువులకు త వచ్చును

చేయు చేత కోయు కోత కూయు కూత

(ఘ) అడఁగు మొదలగు ధాతువులకు కువ వర్ణకంబగు

అడగు అడఁకువ లోఁగు లోఁకువ

(ఙ) ఆడు మొదలగు ధాతువులకు – ట – వచ్చును

ఆడు ఆట పాడు పాట

(చ) ఇట్లు కృత్ప్రయములను గ్రహించవలెను

పడు – పాటు	మూయు – మూఁత
మేయు – మేపు	గీయు – గీఁత
ఇగిలించు – ఇగిలింత	పెనఁగు – పెనఁకువ
వీలు – వీలుబడి	మండు – మంట
ఓపు – ఓపిక	చెడు – చేటు
కాయు – కాపు	వంచు – వంపు
అంపు – అంపకము	కొలుచు – కొలువు
అమ్ము – అమ్మకము	కోరు – కోరిక
మూఁగు – మూక	గీయు – గీఁత

XIII
తద్ధితములు

విశేషార్థమునందును స్వార్థమునందును విశేష్య విశేషణములకు విధింపఁబడు ప్రత్యయలకు తద్ధిత ప్రత్యయములని పేరు ఈప్రత్యయముల కూడికవలన విశిష్టార్థమును బోధించునది తద్ధితవృత్తి

(క) మగతనము మంచితనము చిన్నతనము కన్నెతనము ఇవి మగ మంచి చిన్న కన్నెల యొక్క ధర్మమును బోధించుచున్నవి ఇచట ధర్మమనగా భావమని యర్థము భావమును బోధించునపుడు తన వర్ణకంబగు

(ఖ) కన్నెతికము చుట్టఱికము చిన్నతికము ఇవియును భావార్థక బోధకములే వీని తిక వర్ణకంబయినది

(గ) నల్లన తియ్యన చక్కన ఇవియును భావార్థక తద్ధికములే వీనికి న అను వర్ణము వచ్చినది

(ఘ) చెలికారము నడికారము నయకారము ఇవియును భావార్థక తద్ధితములే వీనికి కార ప్రత్యయము వచ్చినది ఇందలి కకారమునకు గొన్నియెడల గకారంబగు నయగారము కొలగారము భావార్థక ప్రత్యయము లర్థవంతములుగ నుండవలెను చుట్టతికము అనుటకు బదులు చుట్టతనము అనుట అర్థవంతముగాదు ఇది అప్రసిద్ధము కాన గ్రహింపవలెను

(ఙ) కలవాఁడు కలది అను అర్థమును బోధించునది మతుబర్థకము ఇట్టి అర్థబోధకములగు పదములకు వాఁడు

పుంస్త్వమునను స్త్రీత్వమున కత్తె యనియు ప్రత్యయము లగును

అందకాఁడు — అందకత్తె — అందకత్తియ

ఆటకాఁడు — ఆటకత్తె — ఆటకత్తియ

(చ ఈ కకారంబునకు గ కారంబును నగు

అందగాఁడు — అందగత్తె

(ఛ) జాలరి కల్లరి టక్కరి నేర్పరి – ఇవియును మతుబర్థకములే ఈపగము లకు అరి వర్ణకమైనది

(జ) స్త్రీ వాచ్యంబునకు లవాచకంబునకు – త – వర్ణ కంబగు – చాకిత బోయత పాఱుత

(ఝ) దాశరథి – దశరథుని కుమారుఁడని అర్థము జానకి – జనకుని కూఁతురని అర్థము ఇట్లు వానియొక్క లేక దానియొక్క అపత్యము అనఁగా బిడ్డ అను అర్థమును బోధిం చునది అపత్యార్థక తద్ధితము

(ఞ) భార్గవు డు = భృగువంశమునఁ బుట్టినవా డు

రాఘవుఁడు = రఘువంశమునఁ బుట్టినవాఁడు

ఇట్లు గోత్రార్థమును దెలుపు తద్ధితములు గోత్రార్థక తద్ధితములు

(ఁ) వివిధములయిన తద్ధితములు రాజయొక్క సంతా నము రాజన్యుఁడ పాంచాలదేశమునకు రాజు పాంచాలుఁడు కషాయవర్ణముచేత రంజితమగునది కాషాయము అగ్ని దేవతాకమది ఆగ్నేయము

వ్యాకరణము నెఱుఁగువాఁడు వైయాకరణుఁడు

బుద్ధిమంతుఁడు	దంత్యము
రూపవంతుఁడు	నాగరకులు
పాండిత్యము	పాశుపతము
బాల్యము	
వైశ్యము	
ఆతిథ్యము	
ఔపవిభక్తికము	
కంర్యము	

XIV

సమాసములు

కలయిక లేక వేఱువేఱుగా నున్నపదముల యొక్క అర్థములు గలసి యేకార్థమును బోధించు పదమగును సమర్థములగు పదములిట్లు లేకపదమగు నపుడు నడుమ గల విభక్తులు లోపించును ఇదియే సమాసమనఁబడు

సమాసముల పదార్థముల ప్రధానత్వమును బట్టి సమాసములు నామ భేదములు పొందినవి సమాసమునందలి పదములలో నేని క్రియతో నన్వయసూచకమగు సంబంధము గలిగియుండునో ఆ పదార్థము ప్రధాన మైభవదిగ నుండును.

1 శష్ఠీతత్పురుషము

రాజు సేవకుడు – ఇవి రెండుపదములు సమాస మైనపుడు రాజసేవకుడు అయినపుడు రాజా ఆనునది పూర్వపదము సేవకుడు ఉత్తరపదము

రాజసేవకుఁడు వచ్చెను

వచ్చిన దెవరు? అను ప్రశ్నకు సమాధానము సేవకుఁడు కాని రాజుకాదుగదా కాన క్రియతో నన్వయ రూప సంబంధమును గలిగియున్న పదము ఉత్తర పదమగు సేవకుఁడు ఇట్లు ఉత్తర పదముయొక్క అర్థము ప్రధానముగా గల సమాసము తత్పురుషము

రాజసేవకుఁడు అనఁగా రాజుయొక్క సేవకుఁడు అని అర్థము ఇందు లోపించిన యొక్క షష్ఠీప్రత్యయముగాన నిది షష్ఠీతత్పురుష సమాసము ఇటుల వీవిభక్తి ప్రత్యయము లోపించిన నాతత్పురుష సమాసమని చెప్పవలయును

రాజసేవకుఁడు - ఇందలి రెండు పదములు రాజు సేవకుఁడు - అనునవి రాజుయొక్క ధర్మము రాజత్వము సేవకుని ధర్మము సేవకత్వము ఎవరిధర్మములు వారివి ఈ రెండు పదముల ధర్మములు భిన్నవస్తు గతములుగాని ఏకవస్తు గతములుగావు ఇట్టి సమాసమునే వ్యధికరణము - అందురు ఇదియే తత్పురుషము

2 కర్మధారయము

నల్లకలువ వికసించినది వికసించినది ఏది? కలువ వికసించినది కాని నల్ల కాదు కాన ఇదియును ఉత్తరపదార్థ ప్రధానమైనదే కాని నీలత్వము కుముదత్వము అను రెండు ధర్మములకుమ ఆశ్రయమైనది కలువయే అందుచే నిందలి రెండుధర్మములును ఏకవస్తుగతములై యున్నవి ఇట్టి

సమాసములకే సమానాధికరణము అని పేరు ఇదియే కర్మ ధారయము ఇది విశేషణ విశేష్యములతోడి సమాసము

1 విశేషణ ఉత్తరపద కర్మధారయము – కపోతవృద్ధము
2 విశేషణ పూర్వపదకర్మధారయము – వృద్ధకపోతము
3 విశేషణ ఉభయపద కర్మధారయము – శీతోష్ణము
4 త్రికపూర్వపద కర్మధారయము – ఆ బాలుఁడు
5 సంభావనాపూర్వపదకర్మధారయము – గంగానది
6 అవధారణాపూర్వపద కర్మధారయము – వచనామృతము
7 ఉపమాన ఉత్తరపద కర్మధారయము – ముఖ కమలము
8 ఉపమాన పూర్వపద కర్మధారయము – చిగురు కేలు

ఒకదానితో పోల్చఁబడునది ఉపమేయము దేనితో పోల్చుదుమో అది ఉపమానము

3 బహువ్రీహి

పీత అంబర శబ్దములతోడి సమాసము పీతాంబరుఁడు పీతాంబరుఁడు ప్రత్యక్షమాయెను ఇందు ప్రత్యక్ష మైనది పీతవర్ణమా? అంబరమా? వీదియును గాదు పీతాంబరమును ధరించిన విష్ణువు కాన ఈ రెండుపదముల అర్థములును ఇందు ప్రధానములుగా లేదు మఱియొక పదార్థము ప్రధానమైనది ఇట్లు అన్య పదార్థప్రధానమైన సమాసము బహువ్రీహి

4 ద్వంద్వము

రామకృష్ణులు వచ్చిరి వచ్చిన దెవరు? రాముడు కృష్ణుఁడు ఇద్దఱును వచ్చిరి క్రియతో ఈ రెండుపదముల

అర్థములును నన్వయించుచున్నవి ఇట్లు ఉభయపదముల అర్థములును ప్రధానమైన సమాసము ద్వంద్వము

5 ద్విగువు

త్రిలోకములు సప్తసముద్రములు నవరత్నములు ఈ సమాసములందు పూర్వపదము లు సంఖ్యను దెలుపు చున్నవి ఇట్లు సంఖ్య పూర్వపదముగాగల సమాసము ద్విగువు

6 అవ్యయీభావము

పూర్వపదము యొక్క అర్థము ప్రధానముగా గలది అవ్యయీభావము. ఇందు పూర్వపదము అవ్యయముగా నుండును - ఉపవనము ఆబాలగోపాలము

7 నఙ్ సమాసము

నఙ్‌తో చేరిన తత్పురుషము నఙ్ తత్పురుషమనియు నఙ్‌తో చేరిన బహువ్రీహి నఙ్ బహువ్రీహియనియు నందురు

అనేకము అబ్రాహ్మణు డు

8 భాషాభేదములు - సమాసములు

భాషాభేదములనుబట్టి సమాసములు చతుర్విధములు

తెలుఁగు విభక్తులు చేరని కేవల సంస్కృత శబ్దముల సమాసము సిద్ధము - రాజాజ్ఞ

తెలుఁగు విభక్తులు చేరిన సంస్కృతపదముల సమాసము సాధ్యము - రాజనాజ్ఞ

కేవలము తెలుఁగు పదములతోడి సమాసము ఆచ్చికము - తేనియూనతి

సంస్కృత సమములతోడను తెలుగులతోడను నేర్పడిన సమాసము మిశ్రమ సమాసము - రాజముదల

9 సమాసములు - అభ్యాసము

చరణకమలములు
పంకజాక్షుడు
సరసప్రవచనము
సింగపు గొదమ
కాలుసేతులు
మోముదమ్మి
చెక్కుటద్దము
అక్కన్న
సప్తసముద్రములు
ముక్కోటి
వాక్కులహము
దేవరమేలు
ఆవుదూడ
చెఱువునీరు
రాజాశ్రితుడు
చిట్టిలుక
యుద్ధవీరుడు
వటవృక్షము
అంబవాన
శీతకిరణుడు

తమ్ముడంటి
బొగాములు
ప్రత్యుత్తరము
కవ్వడి
మాతాపితలు
తమ్ముడగట్లలు
వాడిమాట
పాపతేము
అలుబోడి
మురారి
అసత్యము
పరాభవము
ముక్కంటి
కమలాక్షుడు
వేవెలుగు
ముప్పాతిక
నీలోత్పలము
భానుబింబము
చోరభయము
వర్షత్రయము

XV
సంధి

రాముఁడు + అతఁడు = రాముఁడత డు రాము డు అతఁడు - అను ఈ రెండుపదములును కలసి రాము డతడు అని అయినది

రాముఁడు - ఇది పూర్వపదము

అత డు - ఇది ఉత్తర పదము

పూర్వపదమునందలి చివరియచ్చు

డ్ + ఉ = డు) ఉకారము ఇది పూర్వస్వరము ఉత్తరపదమునందలి మొదటి యచ్చు - అ - ఇది పర స్వరము

ఇచట పూర్వస్వరమునకును పరస్వరమునకును కల యిక కలిగినది

రాముడ్ + ఉ + అత డు

ఇందు పూర్వ స్వరమగు ఉకారము పరస్వరమగు అకారము - ఈ రెండింటి స్థానమున పరస్వరమగు అకా రము స్థిరపడినది అందుచే రాముఁడత డు అని అయినది ఇదియే సంధియనఁబడు పూర్వపరస్వరములకుఁ బరస్వరమే కాదేశంబగుట సంధియనంబడు

1 సంధికార్యములు - ఆగమము

(క) మా + అమ్మ = మా + య్ + అమ్మ = మాయమ్మ

ఇచట సంధి యేర్పడునపుడు యకారమొకటి అధిక ముగ వచ్చి చేరినది ఇటుల ఉన్నవర్ణము లుండఁగా నధిక

ముగ మఱియొక వర్ణముపచ్చి చేరుట ఆగమమని యందురు. ఇచట పూర్వపర స్వరములకు సంధిలేదు కాన సంధిలేనిచోట స్వరంబుకంటె బరంబయిన స్వరంబునకు యడాగమంబగు

(ఖ) కఱకు + అమ్మ = కఱకు + ట్ + అమ్మ
నిలువు + అమ్మ = నిలువు + ట్ + అద్దము

ఇందలి పూర్వస్వరములు ఉకారములు ఇవి కర్మధారయములు కర్మధారయములందుత్తున కచ్చుపరంబగునపుడు ట్ కారము ఆగమముగా వచ్చును

పెంకు + ఇల్లు = పెంకుటిల్లు
పల్లె + ఊరు = పల్లె + ట్ + ఊరు.

ఇందు పూర్వస్వరము ఉకారముకాదు అయినను టుగాగమము వచ్చినది

కర్మధారయంబు నందుత్తునకుఁ గాని యితర అచ్చులకు గాని అచ్చు పరంబగునపుడు టుగాగమంబగు

(గ) పేద + ఆలు = ర్ + ఆలు = పేదరాలు మనుమ + ఆలు = మనుమరాలు

ఇందుపరపదములు - ఆలు

ఆలుశబ్దము పరమగునపుడు ర కారము ఆగమముగా వచ్చినది

పేదాదిశబ్దములకు ఆలు శబ్దము పరమగునపుడు రుగాగమంబగు

(ఘ) ప్రియ + ఆలు = ప్రియు + ర్ + ఆలు
ధీర + ఆలు = ధీరు + ర్ + ఆలు

తక్సమ శబ్దమునకు ఆలు శబ్దము పరమగునపుడు అత్వమునకు ఉత్వమును రుగాగమంబునగు

(బ) రాజు + ఆజ్ఞ = రాజు + న్ + ఆజ్ఞ = రాజునాజ్ఞ
విధాతృ + ఆనతి = విధాతృనానతి

ఇచ్చటి పూర్వస్వరములు వరుసగా ఉకారమును ఋకారమును నైయున్నవి ఇవి షష్ఠీతత్పురుష సమాసములు

షష్ఠీతత్పురుష సమాసములందు కార ఋకారముల కచ్చు పరంబగునపుడును గాగమంబగు

బచ్చు + ఇంట = బచ్చింట
శిరసు + అందము = శిరసందము

ఇటనుగాగము రాలేదు కాబట్టి కొన్ని యెడలను గాగమము రాదు

2 ఆదేశము

(క) సింగము + కొదమ = సింగపుకొదమ
పాపము + మాట = పాపపుమాట

ఇందు సంధి యేర్పడినపుడు ము ఉండవలసిన స్థానములో - పు - వచ్చిచేరినది ఇట్లు ఒకవర్ణ స్థానమున మఱి యొక వర్ణమువచ్చి చేరుట ఆదేశమన బడు

కర్మధారయ సమాసముల మువర్ణమునకు పు ంపు లగు

(ఖ) రాముఁడు + కొట్టెను = రాముఁడు గొట్టెను
అపుసు + చనియె = అపుసు సనియె
నీవు + టక్కరివి = నీవ డక్కరివి

వాడు + తన్నెను = వాడు దన్నెను
వాఁడు + పోడు = వాఁడువోడు

ఇందు పూర్వపదములు ప్రథమావిభక్తులే ఈపదములకు వరుసగా క - చ - ట - త - ప లు పరముకాగా వాటి స్థానమున గ - స - డ - ద - వలు వరుసగా వచ్చినవి

ప్రథమమొదలు పరుషములకు గ - స - డ - ద - వలగు

(గ) కూరకాయలు — కూరగాయలు
కాలుచేతులు — కాలుసేతులు
టక్కుటెక్కులు — టక్కుడెక్కులు
తల్లితండ్రులు — తల్లిదండ్రులు
ఊరుపల్లెలు — ఊరుపల్లెలు

ఇవి ద్వంద్వ సమాసములు ఉత్తరపద ప్రథమాక్షరములు పరుషములు వీటికి వరుసగా గ స డ ద వ లు వచ్చినవి

ద్వంద్వంబునం బదంబుపయి బరుషములకు గ స డ ద వ లగు

(ఘ) కుఱు + ఉసురు = కుఱ్ఱుసురు
చిఱు + ఎలుక = చిఱ్ఱెలుక
కడు + ఎదుట = కడ్డెదుట
నడు + ఇల్లు = నట్టిల్లు
నిడు + ఊర్పు = నిట్టూర్పు

ఇందలి పూర్వపదములు అ – డ లంతమందు గలవీని కచ్చుపరంబు కా గా ద్విరుక్త టకారము అ – డ ల స్థానమున వచ్చినది

కుఱు – చిఱు – కడు – నడు – నిడు శబ్దముల అ – డ ల కచ్చుపరంబగునపుడు ద్విరుక్త టకారమగు

(బ) నాము + చేను = నాఁపచేను
పాము + తేరు = పా పతేరు
జనము + నార = జనపనార

ఇచట మువర్ణమునకు బదులు ఁప వచ్చినది

నాము మొదలగు శబ్దముల మువర్ణము సమాసంబుల పబ్బవర్ణంబగు

3 వికల్పము

(క) నన్నున్ + అడిగెన్ = నన్ననడిగె నన్నడిగె
నాలొఅఖన్ + ఇచ్చె = నాలొఅకనిచ్చె నాలొఅకిచ్చె
నాకున్ + ఆదరువు = నాకాదరువు నాకునాదరువు
నాయందున్ + ఆశ = నాయందాశ నాయందునాశ
చూచుచున్ + ఏగెను = చూచుచునేగెను
చూచుచేగెను

ఇందు సంధులన్నియును ద్రుతముతో పరస్వరముచేరి యొక రూపమును ద్రుతము లోపి చి పూర్వపరస్వరములకు బరస్వరమే కాదేశంబయి మఱియొకరూపమును పొంది యున్నవి మొదటి నాలుగు ఉదాహరణములును ప్రథమేతర విభక్తులును ద్రుత ప్రకృతులుగను నున్నవి ఐదవ యుదాహృతి శత్రర్థకము

ప్రథమేతర విభక్తి శత్రర్థములందలి యుకారమునకు సంధి వైకల్పికము

పైన చూపినటుల రెండు విధములుగ సంధి పొసఁగుట వైకల్పికము

(ఖ) ఏమి+అంటివి=ఏమంటివి ఏమియంటివి

మఱి+ఏమి=మఱేమి మఱియేమి

ఇందలి పూర్వపదములు ఇకారాంతములు ఇచ్చటను రెండు విధముల సంధి యేర్పడినది ఒకమారు యడాగమము వచ్చియును మఱియొకమారు పూర్వ పర స్వరముల కలయిక చేతను రెండురూపములు ఏర్పడినవి

ఏమ్యాదుల యిత్తునకు సంధి వైకల్పికము

(గ) వచ్చిరి వేగిరి తినిరి - ఇవి క్రియలు

వచ్చిరి+అపుడు= వచిరపుడు వచ్చిరియపుడు

క్రియలయందలి ఇత్తునకు సంధి వైకల్పికము

4 బహుళము

(క) మేన+అత్త=మేనత్త మేనయత్త

సంధి పొసఁగినపుడు మేనత్తయనియును యడాగమము వచ్చి మేనయత్తయనియును వికల్పముగా సంధి అయిసది పెద్దలు దీనిని బహుళమనిరి బహుళమనగా కొన్ని యెడల నిత్యసంధియగుటయు మఱికొన్ని యెడలఁ గాకుండుటయుఁ గొన్నియెడల వికల్పముగ నగుటయు మఱికొన్ని

మొదల వేఱొక విధముగ నగుటయు నని తెలిసికొనవలెను కావున దీనిని బహుళసంధి యనిరి

అత్తునకు సంధి బహుళము

6 నిత్యము

పేరు + ఏమి = పేరేమి

వాడు + ఎవడు = వాఁడెవఁడు

ఇచట పూర్వస్వరమునకుఁ బరస్వరమునకుఁ బరస్వరమే కాదేశమయి సంధి యయినది కాని ఆగమ ఆదేశ వికల్ప బహుళ కార్యములు గలుగలేదు ఇట్టిసంధి నిత్యసంధి

ఉత్తునకు సంధి నిత్యము

అత్తు అనగా హ్రస్వమైన అకారము

ఇత్తు అనగా హ్రస్వమైన ఇకారము

ఉత్తు అనగా హ్రస్వమైన ఉకారము

పూర్వస్వరము అత్తు అయినచో అకారసంధియనియు ఇత్తు అయినచో ఇకారసంధియనియు ఉత్తు అయినచో ఉకారసంధియనియు తెలియవలెను

6 సంధుల నెఱుఁగుము

తలాడొకటి	నీకెదురు
రామయ్య	పుట్టినిల్లు
మేనత్త	అమ్మాయిచ్చెను
చింతాకు	వచ్చితివిప్పుడు
చేసితివపుడు	ఎప్పుడేగెదవు
మీయింటివి	చదివితివిపుడు

అదియేమి	వచ్చి యిచ్చెను
పుట్టెను	ఏగి యేగి
గురువెవరు	వచ్చు నిపుడు
చదువుచున్నాడు	ఏవేవి
నాకిమ్ము	పోమన్న

7 తెలుఁగు సంధులు

(క) ఉత్తునకచ్చు పరంబగునపుడు సంధి నిత్యము – రాముఁడతఁడు

(ఖ) ప్రథమేతర విభక్తి శత్రర్థక చువర్ణంబుల, యుకారము నకు సంధి వైకల్పికము –నన్నడిగె నన్నునడిగె –పాడుచు నాడెను పాడుచాడెను

(గ) సంధిలేనిచోట స్వరంబు కంటె బరంబయిన స్వరంబు నకు యడాగమంబగు – మీయిల్లు

(ఘ) అత్తునకు సంధి బహుళము – మేనత్త మేనయత్త

(ఙ) బహుళ గ్రహణముచే స్త్రీవాచక తత్సమ సంబోధి నావధారణాంతములకు సంధిలేదు –

అమ్మయిచ్చెను దూతయితఁడు చెలువుడ యిందము సీవయతి కోపివి

(చ) ఏమ్యాదుల యిత్తునకు సంధి వైకల్పికము

ఏమంటివి ఏమియంటివి

(ఛ) క్రియాపదంబులందిత్తునకు సంధివైకల్పికము – వచ్చిరపుడు వచ్చిరియపుడు

(జ) మధ్యమపురుష క్రియలయందిత్తునకు సంధియగు — చూచితి వపుడు

(ఝ) క్త్వార్థంబైన యిత్తునకు సంధిలేదు
ఏగి యేగి

XVI
ఆమ్రేడిత సంధులు

(క) అచ్చున కామ్రేడితము పరంబగునపుడు సంధియగు - ఔకార ఆహాహా

(ఖ) ఆమ్రేడితము పరంబగునపుడు కడాదుల తొలియచ్చు మీఁది వర్ణంబులకెల్ల నదంతంబగు ద్విరుక్త టకారంబగు

కడ + కడ = కట్టకడ — తొలియుత్తరము క పిదప గల డ కు బదులు ట్ట వచ్చును

(గ) ఆమ్రేడితము పరంబగునపుడు విభక్తిలోపంబు బహుళంబుగానగు

అప్పటికిన్ + అప్పటికిన్ — విభక్తి ప్రత్యయము — కిన్ — లోపించిన అప్పటప్పటికిన్' అగును లోపించనిచో అప్పటికి నప్పటికిన్ అనియు ద్రుతము లోపించిన — అప్పటికప్పటికిన్ అనియు నగును

(ఘ) ఇంచుక నాడు ఇత్యాదుల అంతిమోత్తరలోపంబు బహుళంబుగానగు

ఇంచుకించుక ఇంచించుక
నాడునాడు నానాడు

(ఙ) అందదుకు ప్రభృతులు యథా ప్రయోగంబులు గ్రాహ్యంబులు - చెల్లాచెదరు మిఱుమిట్లు

(చ) ఆమ్రేడితము పరంబగునపుడు కృతహ్రస్వమునకు దీర్ఘం బగు

లేలెమ్మో శారమ్మో

(ఛ) ఆమ్రేడితము పరంబగునపుడు మధ్యమ ము డు జ్ఞ లకు లోపంబు విభాషనగు

ఉండుముండుము ఉండుండుము

కొట్టుఁడుకొట్టుడు కొట్టుకొట్టుడు

XVII

ద్రుతప్రకృతికసంధులు

(క) పూచెను + కలువలు = పూచెను గలువలు

పూచెను - ద్రుతప్రకృతికము - దీనికి పరుషమైన - క - పరముకాఁగా - గ - అయినది అనగా సరళమయినది

ద్రుతప్రకృతికము మీఁది పరుషములకు సరళములగు

(ఖ) పూచెను గలువలు - ఇచ్చట - గ - ఆదేశసరళము

ద్రుతమాదేశ సరళమునకు ముందున్నది

పూచె గలువలు } ద్రుతముపోయి అరసున్న
పూచెంగలువలు } ద్రుతముపోయి నిండుసున్న

పూచెన్గలువలు - నకారముతో గూడుకొని సంశ్లేషము

ఇట్లు మూఁడురూపముల నందినది ఆదేశసరళములకు ముందున్న ద్రుతమునకు బిందుసంశ్లేషములు విభాషనగు

(గ) వచ్చెను గోవులు వచ్చెగోవులు వచ్చెన్గోవులు

ఇచటిసరళము ఆదేశముగ వచ్చినదికాదు శబ్దములో సహజముగనున్నది దీనికి సరళస్థిరము అనిపేరు ఇపుడు బిందుశ్లేషములు గాక లోపసంశ్లేషములగు వర్గయుక్తసరళములు పరములగునపుడు ద్రుతమునకు పూర్ణబిందువు కానం బడియెడి వర్గయుక్తులనగా వర్గము లైదింటిలోని రెండవ నాల్గవ అక్షరములు

పాడెంగంధర్వుడు వచ్చెంధాత్రీపతి

(ఘ) కొన్ని యెడల ద్రుతంబుమీఁద నకారంబగు - అదియును న్గాక

(జ) సమాసంబుల ద్రుతంబునకు లోపంబగు

ఎల్లన్ + అర్థములు = ఎల్ల అర్థములు ఎల్లయర్థములు

(చ) షష్ఠీతత్పురుష సమాసముల ఉకార ఋకారముల కచ్చు పరంబగునపుడు నుగాగమంబగు

రాజునాజ్ఞ విధాతృనానతి

(ఛ) ఉకార ఋకారములకు అందువర్ణకము పరంబగునపుడు నుగాగమంబగు

రామునందు వనమునందు

(జ) ఉదంత తద్ధర్మార్థ విశేషణములకు అచ్చు పరంబగునపుడు నుగాగమంబగు

చేయునతఁడు చేసెడునతఁడు

ఋ) సమాసంబుల ఉదంత స్త్రీసమములకున్, పుంపులకున్, అదంతగుణవాచకములకును తనము పరంబగునపుడు నుగాగమంబగు

స్త్రీలనుమాత్రము తెలియజేయక స్త్రీలింగములతో సమానలక్షణములుగల తెలుఁగు పదములు స్త్రీసమములు ప్రథమావిభక్తిప్రత్యయములు డు - ము - వు - లు చేరనివి యును స్త్రీలను తెలియజేయని పదములును స్త్రీసమములు

గోడ ఒల్ల చిగురు

సొగసు + తనము = సొగసు + న్ + తనము

సరసపు + తనము = సరసపు + న్ + తనము

తెల్ల + తనము = తెల్ల + న్ + తనము

పిదప ద్రుతకార్యము బిందుసంశ్లేషములతో మూడు రూపములు

(ఞ) సమాసంబుల ఉదంత స్త్రీసమములకును పుంపులకును పరుష సరళములు పరములగునపుడు నుగాగమంబగు

చిగురు + కయిదువు = చిగుఱు + న్ + కయిదువు

సింగము + కొదమ = సింగపు + న్ + కొదమ

ఉన్నతంపు + గొడుగు = ఉన్నతంపు + న్ + గొడుగు

పిదపద్రుతకార్యము

XVIII
సమాస సంధులు

(క) నీ నా తన శబ్దములకు ఉత్తరపదంబు పరంబగునపుడు దుగాగమంబగు

నీదుకరుణ నాదుపలుకు తనదురూపు

(ఖ) చేత తోడ వలన లకు ఇత్వంబగు

నీ చేతిచలువ నాతోడి చెలిమి దొంగవలని భయము

(గ కర్మధారయములం దుత్తునకచ్చు పరంబగునపుడు టుగాగమంబగు – నిలువుటద్దము

(ఘ) కర్మధారయమున మువర్ణమునకు పు ంపు లగు – సరిసపు వచనము

(ఙ) పేర్వాది శబ్దముల కచ్చుపరంబగునపుడు టుగాగమంబు విభాషనగు – పేరురము పేరుటురము

(చ) పేదాదిశబ్దముల కాలు శబ్దము పరమగునపుడు రుగాగమంబగు – పేదరాలు మనుమరాలు

(ఛ) తత్సమ శబ్దములకు ఆలుశబ్దము పరమగునపుడు అత్వమున కుత్వంబును రుగాగమంబునునగు – ప్రియురాలు ధీరురాలు

(జ) సమాసంబుల ప్రాతాదుల తొలియచ్చువిగాది వర్ణంబులకెల్ల లోపంబు బహుళంబు నగు

ప్రాతయిల్లు పాయిల్లు

(ఝ) లుప్తశేషంబుకు పదమంబులు పరంబగునపుడు నుగాగమంబగు

లేత + కొమ్మ = లేగొమ్మ

(ఇ) త్రొత్తాదిశబ్దముల లుప్తశేషములకు పరపదేతరములు పరమగునపుడు ద్విత్వంబగు – త్రొమ్మిని

(ట) అన్యంబులకు నికార్యము కొండొకచో గానంబడి యెడి – నెమ్మది

(ర) త్రికంబుమీఁది అసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగా నగు ద్విరుక్తంబగు హల్లు పరంబగుచో అచ్చికంబగు దీర్ఘంబు హ్రస్వంబగు – అక్క న్య

(డ) కృతహ్రస్వంబగు త్రికంబుమీఁది చోటు శబ్దంబునోత్వంబునకు అత్వహ్రస్వములు విభాషనగు

అచ్చోటు — అచ్చొటు — అచ్చటు

(ఢ) ద్వంద్వం బప్రాణి వాచక కృదంత శబ్దఘటితంబు ఏక వచనాంతంబగు – కూడుగుడ్డ దరిదాపు

(ణ) బహువ్రీహిని సహసాంత కార్యంబుగానం బడియెడి – ముక్కంటి – ఇందు కన్ను యందలి – న్ను – అను అక్షరమునకు ంటి ఆదేశమగుట సమాసాంతకార్యము

(త) బహువ్రీహిని స్త్రీవాచ్యంబగుచో నుపమానంబు మీఁది మేనునకుఁ బోడియగు

అలరుఁ బోడి పూఁబోడి

(థ) ద్విగువున కేక వచనంబు ప్రాయికంబుగానగు — ముచ్చిచ్చు ముక్కాఱు

(ద) సమానాధికరణంబగు నుత్తరపదంబు పరంబగునపుడు మూఁడు శబ్దమునందలి – ఁడు – ము లోపంబొందు విన్నఁ

హల్లునకు ద్విత్వంబును నగు–ద్విరుక్తంబగు హల్లు పర మగునపుడు అచ్చిహ్నంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు

ముజ్జగములు ముల్లోకములు

(ధ) గుణవాచకంబులగు నల్లాదులకుఁ గర్మధారయంబున నిగాగమంబు బహుళంబుగానగు

నల్లనిగుఱ్ఱము కమ్మని తేనె

(న) గుణవాచకంబుల గొన్నింటి నిగాగమంబునకు పరుషంబులు పరంబులు అగునపుడు బిందువగు – కమ్మని తేనె కమ్మందేనె కమ్మఁదేనె

XIX

చందస్సు

1 గురులఘువులు

వర్ణములు లఘువులనియు గురువులనియు రెండు విధములు హ్రస్వాక్షరములు లఘువులు దీర్ఘాక్షరములు గురువులు

(క) అ – ఇ – కి – సు – ఇవి లఘువులు

అ – ఊ – కీ – సూ – ఇవి గురువులు

గురువులను అక్షరములు మఱికొన్ని కలవు

(ఖ) ద్విత్వాక్షరమునకు ముందుండు అక్షరము గురువు

అన్నము ఇందు – న్న – ద్విత్వాక్షరము

ముందుండు – అ గురువు

(గ) సంయుక్తాక్షరమునకు ముందుండు అక్షరము గురువు.
సత్యము ఇందు – త్య – సంయుక్తాక్షరము
దీనికి ముందుండు – స – గురువు

(ఘ) పూర్ణానుస్వారము తోడి యక్షరము గురువు
వెండి బంగారము

(ఙ) విసర్గముతోడి యక్షరము గురువు
దుఃఖము

(చ) పొల్లులతోగూడిన యక్షరము గురువు
కన్ – చల్

(ఛ) అమృతము. ఇందు ఋత్వముతోడి మృ
ఊది పలుకరాదు కాన – అ – గురువుకాదు

(ఝ) ఐ – ఔ లు గురువులు

(ఞ) అతడు త్యాగి – ఇవి రెండును వేర్వేఱు పదములు
ఇందు త్యా – సంయుక్తాక్షరము అయినను–దు – గురువు
కాదు సమాసమయినచో గురువగును
శిలోంఛ వ్రక్రములో – ఇది సమాసము గాన ఇందు
వ్ర – అను అక్షరమునకు ముందుగల – ఛ–గురువగును

(ట) లఘువు నకు గుర్తు
గురువు నకు గుర్తు ⌣

2 గణములు

గురువులు మూఁడిట మగణము
పరగంగానాది గురువు భగణం బయ్యెన్
ధరమధ్య గురువు జగణము
సరసగుణా అంత్యగురువు సగణం బయ్యెన్

నగణమున మూఁడు లఘువులు
యగణంబున నాదిలఘువు యమతనయ నిభా
రగణమున మధ్యలఘువగు
తగణంబున నంత్యలఘువు దాక్షిణ్యనిధీ.

⏑ ⏑ ⏑	శ్రీనాథా	మగణము
⏑	కేశవ	భగణము
⏑	ముకుంద	జగణము
⏑	కమలా	సగణము
	కలువ	నగణము
⏑ ⏑	నమస్తే	యగణము
⏑ ⏑	మాధవా	రగణము
⏑ ⏑	కళ్యాణి	తగణము
⏑	రామ	గలము
⏑	రమా	లగము వగణము

నల నగ సల భ ర తలు
ఎలమిన్ ఈ యాఱుగణము లింద్రగణంబుల్
గల నగణము లీ రెండును
జలజాప్త గణంబులయ్యె జగదాధారా

	కమలము	నలము
⏑	భళిభళీ	నగము
⏑	రవివర్మ	సలము
⏑	ధర్మము	భగణము
⏑ ⏑	భాస్కరా	రగణము
⏑ ⏑	బంగారు	తగణము

ఈ యాఱును ఇంద్రగణములు ఈ గణములలో మొదట లఘువుండిన నాగణము నాలుగక్షరముల గణమని యును మొదట గురువుండిన మూఁడక్షరముల గణమని యును గ్రహించవలెను

దేవ — గలము
ప్రభువు — నగణము

ఇవి రెండును సూర్యగణములు మొదట గురువైన రెండక్షరములు లఘువైన మూడక్షరములు గణముననుండు నని తెలియవలెను

3 అభ్యాసము

గురులఘువులు గుర్తించి ఇవి ఏగణములో తెల్పుము

కమలము	చంద్రుఁడు
అక్షయ	బింబోష్ఠి
సింహము	ధనస్సు
అమృతము	కిరాతి
సుమతీ	వరహా
మృడాని	చిరునామ
ఉదయము	రుక్మిణి
పరమాత్మ	సివంగి
వూఁబోడి	ఆహా
కమలాక్షి	కటకటా
దేవా	వజ్రము
బంగారు	వివంచి

చెంగల్వ	కల్యాణి
గోనేరు	తలంపు
భాస్కరా	గణేశా
విరించి	ఆనక్తి
రమేశా	విధాత
విద్యార్థి	బుద్ధుఁడు
హిమాద్రి	ననఁబోడి
మహర్షి	వరము

4. ఉత్పలమాల



ఇట్లు భ - ర - న - భ - భ - ర - వ అను గణములు వరుసగా ప్రతిపాదమునను నుండిన నా పద్యమునకు ఉత్పలమాలయని పేరు పాదాక్షరముల మొత్తము = 20

సాధారణముగ ప్రతిపద్యమునకును నాలుగుపాదములుండును

ఉత్పలమాలయందు పాదపాదమునను మొదటి యక్షరమునకున్ను 10 వ యక్షరమునకును యతిమైత్రి చెల్లింప వలెను ప్రాస నియమముకలదు

మొదటి పాదములలో రెండవ అక్షర మేదియుండునో మిగత పాదము లందలి రెండవయక్షరములు అవియేయుండట ప్రాస వ్యంజనము మారకూడదు

5 చంపకమాల

న జ భ

వ న జ భ వ్రుం డు కో పము న

వా హ న నై న మ రా ళ భ ర్త కున్

జ జ జ ర

న - జ - భ - జ - జ - జ - ర అను గణములు వరుసగ ప్రతిపాదమున నుండవలెను మొదటి అక్షరము నకును వ అక్షరమునకు యతిమైత్రి చెల్లింపవలెను ప్రాస నియమము కలదు పాదాక్షరములు = 21

ఇట్టి లక్షణములు గల పద్యమును చంపకమాల యని యందురు

6 మత్తేభము

స భ ర న

అ ఖ లం కా ష ధ స త్వ ము దె లి య

మా ర్గా ద్వా ర కా వ తి కా

మ య న

స – భ – ర – న – మ – య – వ అను గణములు వరుసగా పాదపాదమునను నుండవలెను మొదటి యక్షరమునకును 4 వ అక్షరమునకు యతిమైత్రి చెల్లింప వలయును ప్రాసనియమము కలదు పాదాక్షరములు = 20

ఇట్టి లక్షణములు గల పద్యమునకు మత్తేభము అని పేరు

7 శార్దూలము



మ స జ స త త గ అనుగణములు ప్రతిపాదము నందును వరుసగా నుండవలెను మొదటియక్షరమునకును 13 వ యక్షరమునకును యతిమైత్రి చెల్లింపవలెను ప్రాస నియమము కలదు

ఇట్టి లక్షణములు గల పద్యమును శార్దూలము అని అందురు

8 మత్తకోకిల



అన్ని పాదముల రెండవ - జ - జ - భ - ర అను గణ ములు వరుసగా గూర్చబడి మొదటి యక్షరమునకును 11 వ అక్షరమునకును యతిమైత్రి చెప్పినచో నిట్టి పద్యమును మత్తకోకిల యందురు

9 ఆటవెలది

ఇనగణత్రయంబు ఇంద్రద్వయంబును
హంసపంచకంబు నాటవెలది

గల	గల	గల		ర	సల
∪	∪	∪	∪	∪	∪
ఉప్పు	కప్పు	రంబు	నొక్కపో	లికనుండు	

3 నూ గ 2 ఇంగ

∪	∪		∪	∪
చూడఁ	జూడ	రుచుల	జూడ	వేరు
గల	గల	న	గల	గల

5 సూ గ

మొదటి పాదమున 3 నూ గ + 2 ఇం గ రెండవ పాదమున 5 నూ గ వరుసగానుండవలెను మొదటి గణము మొదటి అక్షరమునకును 4 వ గణము మొదటి అక్షరము నకును యతిమైత్రి ప్రాసలేదు ప్రాసయతి చెప్పవచ్చును ఇటులే 3 4 పాదములందును 2 పాదములందువలె నుండ వలెను ఇట్టి లక్షణములు గల పద్యమును ఆటవెలఁది యందురు

10 తేటగీతి

సూర్యుడొక్కరుండు సురరాజులిద్దఱు దినకరద్వయంబు తేటగీతి

న భ సల న న

∪ ∪

మొదలఁ జూచినఁ గడుగొప్ప పిడపఁ గుఱుచ
1 సూ గ 2 ఇం గ 2 సూ గ

1 సూ గ + 2 ఇం గ + 2 సూ గణములతో పాసమును గూర్చిన నా పద్యమును తేటగీతి యందురు మొదటి గణము మొదటి యక్షరమునకును 4వ గణము మొదటి యక్షరమునకును యతిమైత్రి కలదు ప్రాస నియమము లేదు ప్రాసయతి జెప్పనచ్చును

1 కందము

కందము త్రిశరగణంబుల
నందముగా భజసనలములటవడి మూఁటన్
బొందును నలజలనాతిట
నొందుం చుదగురువు జగణముండదు బేసిన్

ఇది కందపద్య లక్షణము

ఈ పద్యమును గణవిభజనచేసి ఏయే గణము లుండవలెనో తెలిసికొందము

భ నల భ

∪ ∪

కందము త్రిశరగ ణంబుల



1 3 పాదములందు మూఁడేసి గణములును

2 4 పాదములందు ఐదేసి గణములును గలవు

2 4 పాదముల మొదటి అక్షరమునకును నాల్గవ గణము మొదటి అక్షరమునకు యతిమైత్రి కలదు

భ – జ – స – నల – గగ అను గణములను వాడ వలెను. ఈ గణములు వరుసగా నుండవలెనని నియమము లేదు

2 4 పాదములలోని మూఁడవ గణము నలముగానిజ గణముగాని యుండవలెను అనఁగా 1 2 పాదములలోని 3+5=8 గణములలో 6 వ గణమని యర్థము

బేసిగణము 1 3 5 7 గణములలో జగణము నుపయోగింపరాదు

8 వ గణము సగణముగాని గగముగాని యుండ వలెను | పాసనియమము కలదు

12 సీసము

ఇంద్రగణము లాఱు ఇనగణంబులు రెండు
పాదపాదమునను బరగుచుండు
ఆటవెలదియైన తేటగీతియునైన
జెప్పవలయు మీఁద సీసములకు

త	సల	త	సల
⏑ ⏑	⏑	⏑ ⏑	⏑
మందార	మకరంద	మాధుర్య	మునఁదేలు

సల	ర	న	న
⏑	⏑ ⏑		
మధుపంబు	బోవునే	మదన	ములకు

ఇదియంతయును నొకపాదమే కాని రెండు పాదములుగ విభజించి చూపబడినది మొదటిపాదమున 4 ఇంద్రగణములు కలవు రెండవపాదమున 2 ఇంగ + 2 సూ గ కలవు 1 3 5 7 గణముల ఆద్యక్షరములకు యతిమైత్రి కలదు ప్రాస నియమములేదు ప్రాసయతి చెప్పవచ్చును ఇట్లు 8 గణములతో 4 పాదములు చెప్పినపిమ్మట ఒక ఆటవెలఁదిని గాని ఒక తేటగీతిని గాని చెప్పవలెను

ఇట్టి లక్షణములుగలది సీసము

13 ద్విపద

ర	నల	నల	గల
⏑ ⏑			⏑
జన్మవృ	క్షమునకు	జవిగల	యట్టి

నల సల నల గల

పటుతరకమనీయఫలములు రెండు

3 ఇంద్రగణములు పిదప 1 సూర్యగణము యిందు గలవు 1 3 గణముల మొదటి అక్షరములకు యతిమైత్రి కలదు ప్రతి రెండు పాదములకు ప్రాసయుండును ఇట్టి లక్షణములు గలది ద్విపద

14 అభ్యాసము

ఈ క్రిందిపాదము లేపద్యపాదములో తెలిసికొనుము

1 ఘనుఁడా భూసురుఁడేగెనో నడుగు మార్గశ్రాంతుఁడై చిక్కెనో

2 భూషలుగావు మర్త్యులకు భూరిమయాంగద తారహార ముల్

3 వెలయంగ నశ్వమేధంబులు వేయును నొక్క సత్య మును నిరుగడలం

4 కులములో నొకఁడు గుణవంతుఁడుండిన కులము వెలయు వాని గుణమువలన

5 కలుగడే నాపాలికలిమి సందేహింప కలిమిలేములు లేక కలుగువాఁడు

6 చేతులారంగ శివునిపూజింపఁడేని

7 ప్రేరభ్దార్థములుజ్జగింపఁ సుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్

8 మేడిపండుచూడ మేలిమైయుండును

9 ఇంతలు కన్నులుండ లెరువెవ్వరివేడెనుభూసురేంద్రయే

10 ఈచేణోర్కులు వారలన్ మరచిరే యిక్కాలమున్
భార్గవా
1 సుశతకంబుకంటె నొక సూనృతవాక్యము మేలు
సూడగన్
12 కలడందురు దీనులమెడ కలడు పరమయోగి గణ
ములపాలన్

XX

౨౦ అలంకారములు

సుందరమగు కావ్య శరీరమునకు శోభను జేకూర్చు నవి అలంకారములు కావ్యపరమునకు పరమార్థము సహృదయ హృదయానందము రసోదయమున నిది కలుగును అట్టి రసోదయమునకు మూలములగునవియే అలంకారములనఁ బడును

అలంకారములు శబ్దాలంకారములనియు అర్థాలంకారములనియు రెండు విధములు

1

— శబ్దాలంకారములు —

శబ్దాలంకారములకు శబ్దములే ముఖ్యములు వినుటతోడనే ఆనందపరవశులుగఁ జేయును మానవశరీరమునకు పై మెఱుఁగులవంటివనన్గును ఈ యలంకారములు అర్థమునపేక్షింపక కేవలము శబ్దములనపేక్షించును

అనుప్రాసము - రసానుగతమగు ప్రకృష్టమయిన వర్ణవిన్యాసము అనుప్రాసమన బడును అనుప్రాసము చే

కాను ప్రాసము వృత్త్యనుప్రాసము లాటాను ప్రాసము అన త్రివిధములు

క) ఛేకాను ప్రాసము

1 వియ్యమునకు నెయ్యమునకు కయ్యమునకు

2 కందర్ప దర్ప

ఇందు అవ్యవధానముగా మొదటి యుదాహరణమున-య్యము-అను రెండు హల్లులును రెండవయుదాహరణమున-దర్ప-అను రెండు హల్లులును గూర్చి చెప్పబడినవి ఇట్లు అవ్యవధానముగా రెండేసి హల్లుల జంటను అనేక పర్యాయములు పద్యమునఁ గాని గద్యమునగాని నొడువుట-ఛేకాను ప్రాసము - అనఁబడును

(ఖ) వృత్త్యను ప్రాసము

అమందా నందకందళిత సుందరవదనారవింద

ఈ సమాసమున - ద - అను నక్షరము పలుమారుచ్చరింపబడినది ఇట్లు ఒక్క- వర్ణమునే పెక్కు- పర్యాయము లావృత్తిచేసినచో నది వృత్త్యను ప్రాసమగును

(గ) లాటాను ప్రాసము

కమలాక్షు నర్చించు కరములు కరములు

శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ

ఈ యుదాహరణమను ఒరిశీలించినచో కరములు కరములు జిహ్వ జిహ్వ అను పదములు గానవచ్చును

ఇందలి శబ్దములును సమానమే అర్థములును సమానమే కాన పౌనరుక్త్యము గలుగుచున్నది తాత్పర్యమును బరిశీలించిన భిన్నముగ నుండును కమలాతు నర్చించు కరములే శ్రేష్ఠ ములై నరకములు శ్రీనాథుని వర్ణించు జిహ్వయే శ్రేష్ఠమైన జిహ్వ అని తాత్పర్యము భేదించుచున్నది మొదటిపదము కంటెను రెండవపదము తాత్పర్యమును బట్టి భిన్నమగు చున్నది

ఇట్లు ఒకేపదమును రెండుమారులావృత్తి చేసినను తాత్పర్యమున మాత్రము భేదమున్నచో నది లాటాను ప్రాస మనఁబడును

(ఘ) యమకము

బౌరా ఓబన్నపాలకు
మారా మను మదనసమ రమాధుర్యుఁడవై
ధీరా నృసింహ కూడితి
మారామను మదనసమరమాధుర్యుఁడవై

ఇందు రెండు నాలుగు పాదములు సమానాక్షరము లను గలిగియున్నవి కాని రెండవపాదార్థమును నాల్గవ పాదార్థమును సమానముగావు భిన్నములు

ఇట్లు ఒకేవిధమగు క్రమమున సమానార్థములుగానట్టి సమానవర్ణముల యొక్క జంటను గాని సమూహమును గాని ఆవృత్తిచేయుట యమకము అనఁబడు

(బ) ముక్తపదగ్రస్తము

సుదతీ మూలన మదనా
మదనాగతురంగ పూర్ణమణిమయసదనా
సదనామయ గజరదనా
రదనాగేంద్రని భకీర్తి రస నరసింహా

ఇచట మొదటిపాదము చివరగల మదనా యను వర్ణత్రయము రెండవపాదము మొదట వచ్చినది రెండవ పాదాంతమున చెప్పఁబడిన సదనా యను పదము మూఁడవ పాదము మొదట చెప్పబడినది మూఁడవపాదము చివరనున్న రదనా అను పదము నాలవపాదారంభమున నున్నది

ఇటులే ఒకమారుచ్చరింపబడిన పదమునే తిరిగి గ్రహించుచు వర్ణించినచో నది ముక్తపదగ్రస్తా లంకారము అనఁబడును

— అర్థాలంకారము —

శబ్దమునపేక్షింపక అర్థము నపేక్షించునది అర్థాలంకారము ఈ యలంకారముల కెల్లను మూలము ఉపమాలంకారము

(క) - ఉపమ -

సీతముఖము చంద్రునివలె ప్రకాశించుచున్నది

ఇందు సీత ముఖమును చంద్రునితో పోల్చి చెప్పఁబడినది పోల్చఁబడినది ముఖము దేనితో పోల్చబడినది? చంద్రునితో కాబట్టి యిందు ముఖము ఉపమేయము చం

ద్రుఁడు ఉపమానము ఉభయసాధారణ ధర్మము ప్రకాశించుట – వలె – అనునది ఉపమావాచకము అందుచే నిది ఉపమాలంకార మనబడును

ఉపమానమునకును ఉపమేయమునకును సొగసైన సామ్యమును స్పష్టముగ నిరూపించి వర్ణించుట ఉపమాలంకారము అనఁబడును ఇందు ఉపమేయము ఉపమానము-ఉపమావాచకము-ఉభయసాధారణ ధర్మము అను నాలుగంశము లుండును ఇందేది లోపించినను నది లుప్తోపమ యగును.

(ఖ – రూపకము –

రాయల కీర్తి చంద్రికలు దశదిశల వ్యాపించినవి దశదిశల వ్యాపింపఁ జాలునవి చంద్రికలు చంద్రికలయొక్క ధర్మమును కీర్తియందారోపింప బడి వర్ణింపఁబడినది ఇచ్చట ఉపమేయము కీర్తి ఉపమానము చంద్రికలు ఉపమానమునొక్క ధర్మమును ఉపమేయమునం దారోపింపఁబడినది అనఁగా ఉపమేయము ఉపమానరూపము ధరించినదని చెప్పనగును అందుచే నిది రూపకాలంకారము

ఉపమానమునకును ఉపమేయమునకును అభేదము గల్పించి అనగా ఉపమానధర్మముల నుపమేయమునం దారోపించి వర్ణించుట రూపకాలంకారము

(గ ఉత్ప్రేక్ష

శోకము అగ్నియో యన నతని దహించుచున్నది

ఇచ్చట శోకము అగ్ని కోపోల్చబడినది శోకము ఉపమేయము అగ్ని ఉపమానము అగ్నియొక్క గుణము దహించుట ఇచ్చట శోకము అగ్నిగానే తర్కింపబడి యూహింప బడి వర్ణింప బడినది ఉపమేయమునకును ఉప మానమునకును భేదము గన్పడుటలేదు ఇట్లు ఉపమానోప మేయముల కభేదము గల్పించి ఉపమేయము నుపమానము గానే యూహించి వర్ణించినచో ఉత్ప్రేక్షాలంకారమగును

ఘ) అర్థాంతరన్యాసము

అగస్త్యుడు సముద్రజలమును బుక్కిట బట్టెను ఈశ్వ రుడు హాలాహలమును కంఠమున నుంచెను అవును నిజమే మహాత్ముల కసాధ్యములు గలవా

ఇందు మొదటి రెండును సాధ్యములు గాని పనులే అవి నిక్కిలి విశేషములయిన కార్యములు మహాత్ములయిన వారలకు జేయలేని పనులుండవనుట సామాన్య విషయమే ఈ సామాన్యవిషయమును జెప్పి పై విశేషములు సమర్థింప బడినవి

ఇట్లు ఒక సామాన్యముచేత నొక విశేషమును గాని ఒక విశేషముచేత సామాన్యమును గానిసమర్థించుచు వర్ణింప బడుట అర్థాంతర న్యాసాలంకారమగును

ఙ) దృష్టాంతము

చంద్రకిరణముచే పద్మము వికసించదు నిలుకడదప్పి నీచ నీచవృత్తికి వేడ్కసేయదు

ఇందుపమాన ధర్మమును ఉపమేయ ధర్మమును భిన్న ములు అయినను నొక దానికింకొకటి సాటిచేయబడి బింబ ప్రతిబింబములవలె భాసిల్లుచున్నవి

ఇట్లు ఉపమానోపమేయ ధర్మములు వేరయినను ఒక దాని కింకొకటి సాటియగుటవలన నభిన్నములుగ బింబ ప్రతి బింబ భావమును గల్పించి వర్ణించుట దృష్టాంతాలంకారము

(చ) స్వభావోక్తి

బోయవానిచేత భయపెట్టబడిన జింకలు బెదరుచూపు లతో చెవులుపైకెత్తి చూచినవి

ఇచట జింకల బెదరు స్వభావము వర్ణించఁబడినది ఇట్లు జాతి గుణక్రియా ద్రవ్యముల వర్ణనమున్న దున్నట్టులుగ వర్ణించినచో నది స్వభావోక్త్యలంకారము

(ఛ) శ్లేషాలంకారము

రాజుకు వలయానంద కరుఁడు

ఇందలి అర్థమును బరిశీలింతము

రాజు = తేము చంద్రుడు

కువలయము = భూమి కలువ

ప్రభువు భూమికి సంతోషమును గలిగించువాఁడనియు చంద్రుఁడు కలువలకు సంతోషమును గలిగించువాఁడనియు రెండర్థములు స్ఫురించుచున్నవి

ఇట్లు అనేకార్థముల నిచ్చు శబ్దములను గూర్చి వర్ణించినచో శ్లేషాలంకారమనఁబడు

(జ) అతిశయోక్తి

నల్లకలువల జతనుండి వాడియైన బాణములు వెడలు చున్నవి

ఇచట నల్లకలువలజత దేనితో సాటిచేయబడినది చెప్పఁబడియుండలేదు నేత్రద్వయమును నల్లకలువల జతతో పోల్చబడినటులను చూపులను వాడిబాణములతో పోల్చ బడినటులును స్ఫురింప జేయబడినది

ఇట్లు ఉపమానమునుజెప్పి ఉపమేయమును స్ఫురింప జేయుచు వర్ణించుట అతిశయోక్తి యనఁబడును

(ఝ) విరోధాభాసము

నీ శౌర్యము కమలాకరమయ్యు ఘనరాజహంస భీకరమయ్యెను

ఇచట కమలాకరము ఘనరాజహంసలకు భీకరమైనట్లు చెప్పుట విరుద్ధముగ నున్నది కాని మఱియొకవిధముగ బరి శీలించినచో నీయర్థము స్ఫురింప గలదు కమల అనగా లక్ష్మి ఆకరమనగా స్థానము ఘనరాజహంసలు = గొప్ప రాజశ్రేష్ఠులు కాన శౌర్యము లక్ష్మి కాకరము గొప్ప రాజశ్రేష్ఠులకు భయమును గలిగించునది అను నర్థమును స్ఫురించుట వలన పై విరోధార్థము తొలగింపబడినది

ఇట్లు ఏదేని విరోధముగ దోచి ఆలోచింపఁగ నావిరోధము మఱియొక అర్థముచే దొలగింప బడినచో నది విరోధాభాసాలంకారము

(ఞ) పరికరము

శిరమున చంద్రుని ధరించిన శంకరుఁడు మాకాపము నణచునుగాక

చంద్రుడు చల్లనివాఁడు చల్లని వానిని ధరించిన వాఁడు తాపమును బోఁగొట్టుటకు సమర్థుఁడు ఈ భావము శిరమున చంద్రుని ధరించిన అను విశేషణమునందు గలదు

ఇట్లు విశేషణము అభిప్రాయ గర్భితములగు నట్లు కూర్పఁబడి వర్ణింప బడినచో నది పరికరాలంకారమగును

(ట) సారాలంకారము

నుతజలపూరితంబులగు నూతులు నూరిటి కంటె సూనృతవ్రత యొక భావి మేలు మఱి బావులు నూటి కంటె యొక్క సత్రకృతువది మేలు తత్రకృతు శతంబున కంటె సుతుండు మేలు తత్సుత శతకంబుకంటె నొక సూనృత వాక్యము మేలు సూడగ

ఇందు నూతికంటె బావి బావికంటె క్రతువు – ఇట్లు ఒకదానికంటె మఱియొకటి గొప్పదిగా వర్ణింపఁబడినది

ఇట్లు పూర్వపూర్వముకంటె నుత్తరోత్తరము గొప్ప దైనట్లు వర్ణించుట సారాలంకారము.

XXI

సంస్కృతసందులు

సవర్ణ దీర్ఘసంధి

దేవ + ఆలయము = దేవాలయము

ముని + ఈశ్వరుఁడు = మునీశ్వరు డు

భాను + ఉదయము = భానూదయము

పితృ + ఋణము = పిత్రృణము

ఈ యుదాహరణములను బరిశీలించినచో పూర్వ స్వరములు వరుసగా అ - ఇ - ఉ - ఋ లుగను బరస్వర ములు గూడ ఆ - ఈ - ఊ - ౠ లుగను నున్నవి అనఁగా బూర్వపరస్వరములు రెండును నొకజాతి వర్ణములై యున్నవి ఇట్టి యీవర్ణములకు - పూర్వపరస్వరములకు సంధి అయి నపుడు దీర్ఘమువచ్చినది

అ - ఇ - ఉ ఋ వర్ణములకు వరుసగా అ - ఇ - ఉ ఋ వర్ణములు పరము లగు నపుడు దీర్ఘమే శాదేశంబగు - ఇదియే సవర్ణదీర్ఘసంధి

గుణసంధి

దేవ + ఇంద్రుఁడు = దేవేంద్రుఁడు

చంద్ర + ఉదయము = చంద్రోదయము

స ప్త + ఋషులు = స ప్తర్షులు

ఇందు పూర్వస్వరము మూడింటియందును-అ- అయి యున్నది పరస్వరములు వరుసగా ఇ-ఉ-ఋ లయి యున్నవి అ వర్ణమునకు ఇ -తో సంధియయినపుడు-ఏ-అను వర్ణము ఆ రెండు అక్షరముల స్థానమున వచ్చినది ఉ -తో సంధి యయినపుడు-ఓ-ఋ కో సంధి అయినపుడు-ఆర్-వచ్చినది

అ వర్ణమునకు ఇ-ఉ-ఋలు పరమగునపుడు-ఏ-ఓ ఆర్ లు వరుసగా వచ్చును ఇదియే గుణసంధి

— వృద్ధిసంధి —

ప్రజ + ఏకీభావము = ప్రజైకీభావము

అష్ట + ఐశ్వర్యములు = అష్టైశ్వర్యములు

వన + ఓషధి = వనౌషధి

మహా + ఔన్నత్యము = మహౌన్నత్యము

ఇందలి పూర్వస్వరములన్నియును అకారములే పర స్వరములు ఏ-ఐ-ఓ-ఔలు అయియున్నవి పూర్వస్వరమైన అకారమునకు పరస్వరమైన ఏకారముతో సంధియగునపుడు ఐ-వచ్చినది ఐతో చేరినపుడును ఐ-వచ్చినది ఓ కారము తోడను ఔ కారము తోడను సంధియయినపుడు ఔ కారము వచ్చినది

అవర్ణమునకు ఏ ఐలు పరమగునపుడు ఐ వచ్చును ఓ-ఔలు పరమగునపుడు ఔ వచ్చును

అ-ఐ-ఔలకు వృద్ధియని పేరు కాన దీనిని వృద్ధిసంధి అని యందురు

— యణాదేశ సంధి —

అతి + అధికము = అత్యధికము

అతి + ఉన్నతి = అత్యున్నతి

ఇందలి పూర్వస్వరములు ఇకారములు పరస్వరములు ఇకారేతరములు సంధియగుటతో యకారము వచ్చినది

మను + అంతరము = మన్వంతరము తను + అంగి = తన్వంగి

ఇందలి పూర్వస్వరములు ఉకారములు పరస్వరములు ఇకారేతరములు సంధియయినపుడు వకారము వచ్చినది

పితృ + ఆజ్ఞ = పిత్రాజ్ఞ

శతృ + అర్థకము = శత్రర్థకము

ఇందలి పూర్వస్వరములు ఋకారములు

పరస్వరములు అకారము లు సంధి కలయికలో

రకారము వచ్చినది

ఇ - ఉ - ఋ వర్ణములకు ఇతర అచ్చులు పరమగు నపుడు య - వ - ర లు క్రమముగా వచ్చును ఇదియే యణాదేశసంధి

మఱికొన్ని సంస్కృత సంధులు

క - చ - ట - త - ప లకు అచ్చులును క - ఖ - చ - ఛ - ట - ఠ - త - థ - ప - ఫ - శ - ష - స వర్ణేతరములును బరములగునపుడు గ - జ - డ - దలు క్రమముగా వచ్చును

వాక్ + ఈశుఁడు = వాగీశుఁడు

తత్ + దినము = తద్దినము

గ - జ - డ - ద - బ లకు న - మ వర్ణములు పరము లగునపుడు ఙ - ఞ - ణ - న - మలు క్రమముగా వచ్చును కాని వికల్పముగా నగును

వాక్ + మాధుర్యము = వాగ్ మాధుర్యము గకార మునకు మ - పరమయినది కాన వాఙ్ మాధుర్యము = వాఙ్మాధుర్యము అగును

జగత్ + నాథుఁడు = జగన్నాథుఁడు

గ - జ - డ - ద - బలకు హకారము పరమయి నచో ఘ - ఝ - ఢ - ధ - భలు వరుసగా వచ్చును

తత్ + హితము = తద్ధితము

దకారమునకు హకారము పరముకాఁగా తద్ధితము - అని యయినది

మకారాది ప్రత్యయములు - మయము - మాత్రము మొదలగునవి పరమగుచో బ - ఘ - ణ - న మలు వరుసగా వచ్చును

మృత్ + మయము = మృణ్మయము

సకారాంత పదముల సకారమునకు క - ఖ - ప - ఫ - వర్ణములు పరమగునేని విసర్గము వచ్చును

మనస్ + భేదము = మనఃభేదము

పయస్ + పానము = పయఃపానము

అస్ - అంతపదములకు క - ఖ - చ - ఛ - ట - ఠ - త - థ - ప - ఫ - శ - ష - స వర్ణేతరములు పరమగునేని అస్ స్థానమున ఓ కారమువచ్చును

మనస్ + రథము = మనోరథము

మనస్ + వేగము = మనోవేగము

శిరస్ + భారము = శిరోభారము

ఇటులు కాది వర్ణేతరములు స్వస్ అంతస్ పాతస్ పునస్-అహస్ శబ్దముల సకారమునకు బరమైనచో రేఫము వచ్చును అచ్చు పరమయినను పై సకారమునకు రేఫము వచ్చును

స్వరానందము అంతరంగము పునరాగమము

ఇకారాద్యచ్చులు పూర్వమందు గల సకారమునకును పై సూత్రము వర్తించును

బహిరంగము ధనుర్బాణములు చతుర్ముఖుఁడు

XXII

— దోషములు —

ఉచ్చారణయందును వ్రాతయందును సాధారణముగ అక్షర - పద - వాక్యదోషములనేకములుగ నుండును. విద్యార్థులు ముఖ్యముగ నీ దోషములను గమనించి తద్విముక్తికిఁ బాటుపడవలసియున్నారు ఈ దోషములకు గల కారణములలో ముఖ్యముల నెఱింగిన నాదోషములకు గుఱి కాకుందురు

తత్సమ తద్భవ దేశ్య అన్యదేశ్య ఆదిపదములలో జేరిన తెలుఁగుభాష నభ్యసించునపుడు వర్ణక్రమమును జక్కగా నేర్చుకొనిన నిర్దుష్టముగ నుచ్చరించుటకును వ్రాయుటకును సులభముగ నుండును

కొందఱు శ - ష - స - చ వర్ణములనుచ్చరించునపుడు ఒక అక్షరస్థానమున మఱియొకదాని నుచ్చరింతురు వ్రాతయు నటులే యుండును

వ్యాసితిని — వ్యాచితిని

సెలవు — శెలవు

కష్టము — కస్టము

ఉన్న ఒత్తులను బోగొట్టి లేని ఒత్తులను దెచ్చిపెట్టట మటియొక దోషము

బేధము — భేదము

శబ్ధము — శబ్దము

ఋత్వస్థానమున క్రావడి క్రావడిస్థానమున ఋత్వము నుంచుటయు నొక దోషమే

మిత్యుడు — మిత్రు డు

అమ్రుతము — అమృతము

క్యూరు డు — క్రూరు డు

ఋ స్థానమున రు — రు స్థానమున ఋ వ్రాయుటయును దోషమే

రుత్వు వు — ఋత్వు వు

రుషి — ఋషి

రుణము — ఋణము

ఇటులే ట — ర లను తారుమాసుగ వ్రాయుటయును థ — ధ ల భేదమును గ్రహింపక ఒక దానిస్థానమున నింకొక దానిని వ్రాయుటయును ర ఱ లకు వివర్యాసము గల్పించి వ్రాయుటయును నన్నియును దోషములే యగును గాన గమనించ వలయును

స్పష్ఠము — స్పష్టము

వీధి — వీథి

గుర్రము — గుఱ్ఱము

పురుషము ఒ — లింగములు — వచనములు

కాలములు — గమనించకుండ తారుమారుగ వాక్య
ములు వ్రాయుట దోషము క్రియాన్వయ ముండవలయును.
పునరుక్తి లేకుండ చూచుకొన వలయును ఇట్లు వాక్యములు
దోషములేకుండ వ్రాయవలయును వ్రా తలో అనింద్య
గ్రామ్యయములును లక్షణ విరుద్ధంబులును లేకుండ చూడ
వలయును

దోషములను గమనింపుఁడు

యవ్వనము — సంస్కృతము — ఋగ్వేదము — భందువు
కుటుంభము — స్వాతంత్రియము — దేముఁడు — అర్జ
నుఁడు — చంద్రుడు — ధ్రువరాష్ట్రుడు — విధ్య —
పాటచాల — మర్రి — కర్ర్ణశీత — నేనుచదివెను —
వాఁడుచదివిరి — మేము చదువుదురు — రాముఁడు
రంగఁడు బడికిపోయెను నిన్న నేను బడికిపోవుచున్నాను

పావురములు వలలో పడెను అప్పుడు పావురములు
ఆలోచించెను అప్పుడు ఒక పావురము ఇట్లు చెప్పుచున్నది
అప్పుడు అవి యన్నియు నామాటవినిరి అప్పుడు వలపైకెత్తు
కొని ఎగిరిపోయిరి

4028

కాకినాడ మాస్టర్ మస్ మ్ముద్రాశాలయందు ముద్రింపబడియె